


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**కుతర్కంతో జగన్ ముఠా వేలకోట్ల మద్యం దోపిడీని కప్పిపెట్టుకోలేరు**

*జగన్ దోపిడీని చంద్రబాబుకు అంటగట్టి రాసిన అబద్ధమే వందసార్లు రాస్తున్న సాక్షి*

5



## 13 ఉమ్మడి జిల్లాల్లో
# అబ్దుల్ కలాం విగ్రహాలు

-వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఆకృతులను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

2

## దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాలు
# భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్

- డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, 3 ఈవో పోస్టుల్లో ఖాళీలు
- మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకూ అంగీకారం
- కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు
- 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు
- భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కార్యక్రమాలు చేపట్టాలి
- దేవాలయ భూముల్లో శాఖాహార హోటళ్లకు మాత్రమే అనుమతి
- దేవాదాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

2



## బేబీ కిట్ల పథకం పునరుద్ధరణ

- రూ.1,410తో 11 వస్తువుల పంపిణీ
- రాష్ట్ర బడ్జెట్‌నుంచి ఖర్చుకు సీఎం ఆమోదం

3

## టీడీపీ మాజీ ఎంపీ మృతిపట్ల
# సీఎం చంద్రబాబు సంతాపం

3



3

# హ్యాపీ బర్త్‌డే నిమ్మల..

*ఇరిగేషన్ మంత్రికి చంద్రబాబు ఆశీస్సులు*

## రూ.1732.31 కోట్ల పనులకు సీఆర్డీఏ ఓకే

- చకచకా ఉద్యోగుల టవర్ల నిర్మాణానికి చర్యలు
- కోర్ క్యాపిటల్‌లో 71 సంస్థలకు 1050 ఎకరాల కేటాయింపు
- పట్టణాభివృద్ధి శాఖామంత్రి నారాయణ వెల్లడి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 47వ సీఆర్డీఏ సమావేశం

3



## 20 లక్షల ఉద్యోగాల కల్పనలో
# మరో మైలురాయి!

- రేపు శ్రీసిటీలో ఎల్‌జి యూనిట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ
- రూ.5,001 కోట్ల పెట్టుబడి, 2వేలమందికి ఉద్యోగావకాశాలు
- రూ.839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు
- యువగళం కీలక హామీ అమలుకోసం లోకేష్ అవిశ్రాంత కృషి

4



## 'పోలవరం'తోనే రాష్ట్ర అభివృద్ధి

- ప్రాజెక్టు పూర్తితోనే నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం
- పెండింగ్ డిజైన్స్‌కి వెంటనే అనుమతులు ఇవ్వాలి
- లక్ష్యానికి ముందే ప్రాజెక్ట్ పూర్తికి సహకరించండి
- నిపుణుల బృందంతో మంత్రి నిమ్మల

6

## పాలకొండ్రాయుడు మృతి పార్టీకి తీరని లోటు

- మంత్రి లోకేష్ సంతాపం

4

## పల్లా దిగ్భ్రాంతి

- యువనేత లోకేష్ ఆదేశాలతో హుటాహుటీన రాయచోటి పయనం

4

## జగన్‌రెడ్డి..విద్యుత్ కొనుగోళ్లలో ఇదీ మీ ఘనకార్యం

- యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై పకోడి ఛానల్, కరపత్రికలో అబద్ధాల ప్రచారం
- 2022లో వైసీపీ పాలనలో యూనిట్ రూ.5.12కు ఒప్పందం
- మేము రూ.4.60లకే తగ్గించి చేసుకుని ప్రజాధనం ఆదా చేశాం
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఖజానాకు రూ.2,719 కోట్లు ఆదా
- ప్రజలపై భారం తగ్గించడం జగన్‌రెడ్డికి నేరంలా కనిపిస్తుందా?
- పీక్ అవర్స్‌లో రూ.11.78తో మీరు కొనడం న్యాయమా?
- రూ.4.60లకే తగ్గించి కొంటే మాది అన్యాయమా?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



7

## కొత్త రేషన్‌కార్డులకు నేటి నుంచి దరఖాస్తులు

- జూన్‌లో స్మార్ట్ కార్డుల జారీకి సన్నాహాలు
- మార్పులు చేర్పుల నమోదుకు అవకాశం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

7

## దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాలు

# భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్

- డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, 3 ఈవో పోస్టుల్లో ఖాళీలు
- మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకూ అంగీకారం
- కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు
- 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు
- భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కార్యక్రమాలు చేపట్టాలి
- దేవాలయ భూముల్లో శాఖాహార హోటళ్లకు మాత్రమే అనుమతి
- దేవాదాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొత్తం ఐదు విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్-1 ఈవో 6, గ్రేడ్-3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

### ప్రతి భక్తుడికి అన్నప్రసాదం

రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలుండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా ఏడు ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లోనూ భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.'అన్నప్రసాదం' రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలన్నారు. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలని, అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలని సూచించారు. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలన్నారు. 'దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలి' అని సీఎం సూచించారు.

### దశలవారీగా ప్రముఖ ఆలయాల అభివృద్ధి

రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మొదటి దశలో 23ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి ఇవి గ్రోత్ ఇంజిన్లవ్వేలా చూడాలని చెప్పారు. 'దేవాలయ భూములు ఆక్రమణకు గురవ్వకుండా, ఆస్తులను పరిరక్షించేలా.. వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలి. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి. ఈక్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి. దేవాదాయ భూములు హోటళ్లకు లీజుకు ఇచ్చినప్పుడు అక్కడ శాఖాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

### అన్ని నోటిఫైడ్ ఆలయాల్లో సీసీ కెమెరాలు

'బాలాజీ ఆలయ నిర్మాణ నిధి' ఏర్పాటు చేసి... రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలన్నారు. 'ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు... ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయమున్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని... తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రయివేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

### పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యత

'అన్ని ఆలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 6 ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటాము. అటవీ శాఖతో సమన్వయం చేసుకుని మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపడతాం. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచాం. 175ఆలయాల్లో ఆన్‌లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ హుండీ వంటివి తీసుకువచ్చాం. రూ.7 కోట్ల ఆదాయంకన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టాం. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగిస్తాం' అని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం

'రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలకన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ.15 లక్షలనుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు-321, రూ.15 లక్షలకన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయి.

## 13 ఉమ్మడి జిల్లాల్లో అబ్దుల్ కలాం విగ్రహాలు

- వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఆకృతులను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మానికి చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకుచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడుతూ... పదేళ్లుగా దేశవ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరుమీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 25చోట్ల 'గ్రేట్ ఇండియన్ స్టాట్యూస్' పేరుతో 20 అడుగుల ఎత్తుతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా విజయ్ కలాంను సీఎం చంద్రబాబు అభినందించారు. భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. అబ్దుల్ కలాంతో తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, సంస్థ సభ్యులు శివ, భాస్కర్, శ్రీను, రంజిత్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1732.31 కోట్ల పనులకు సీఆర్డీఏ ఓకే

- చకచకా ఉద్యోగుల టవర్ల నిర్మాణానికి చర్యలు
- కోర్ క్యాపిటల్‌లో 71 సంస్థలకు 1050 ఎకరాల కేటాయింపు
- పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ వెల్లడి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 47వ సీఆర్డీఏ సమావేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో గజిటెడ్ మరియు నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై నాలుగు ప్యాకేజీల్లో టవర్ల నిర్మాణానికి రూ.1,732.31 కోట్ల విలువైన పనుల టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 47వ సీఆర్డీఏ సమావేశం సచివాలయంలో జరిగిందని, సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. 2014-19 మధ్యకాలంలో చేపట్టిన గజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.514.41 కోట్ల విలువైన టెండర్లకు, బాహ్య మౌలిక సదుపాయాల కల్పనకు రూ.194.73 కోట్ల విలువైన టెండర్లకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపామన్నారు. నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై తొమ్మిది టవర్ల నిర్మాణానికై రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు, మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు సమావేశంలో ఆమోదం తెలిపినట్టు మంత్రి వివరించారు. 190 ఎంఎల్‌డి సామర్థ్యంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్లపాటు ఆపరేషన్ మరియు నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం లభించిందన్నారు. జాతీయ రహదారికి అనుసంధానమయ్యే ఇ-3, ఇ-13 మరియు ఇ-15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా సమావేశం ఆమోదించిందన్నారు. ఇ-3 సీడ్ యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మీ మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మీ ఇ-13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు, 3.98 కి.మీ. ఇ-15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు సమావేశం ఆమోదించిందన్నారు.

### ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు

రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో పలు సంస్థలకు భూముల కేటాయింపునకు సంబంధించి మంత్రుల బృందం సమావేశం నేడు జరిగిందని, సమావేశంలో ఏడు సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని మంత్రి వివరించారు. న్యాయ విశ్వ విద్యాలయాలనికి 55 ఎకరాలు, క్వాంటమ్ వ్యాలీకి 50 ఎకరాలు, ఆదాయ పన్ను శాఖకు 0.78 ఎకరాలు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్ హెడ్ ఆఫీసుకి 0.40 ఎకరాలు, ఐఆర్సీటీసీ హోటళ్లకు ఒక ఎకరం కేటాయించినట్టు మంత్రి నారాయణ వివరించారు. అదేవిధంగా బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు గతంలో 15 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, అయితే వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈవిధంగా ఇప్పటివరకూ మొత్తం 71 సంస్థలకు 1,050 ఎకరాలను కేటాయించడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు.

# బేబీ కిట్ల పథకం పునరుద్ధరణ

- రూ.1,410తో 11 వస్తువుల పంపిణీ
- రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చుకు సీఎం ఆమోదం

అమరావతి (చైతన్య రథం): గతంలో అత్యంత ప్రజాదరణ పొందిన బేబీ కిట్‌ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖచేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆమోదించారు.

2014-19 కాలంలో అమలైన పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేయడం తెలిసిందే.

### రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధుల ఏర్పాటు

గతంలో ఈ పథకానికి జాతీయ ఆరోగ్య మిషన్ కింద కొంతమేరకు కేంద్ర సాయం అందేది. ఈ సాయాన్ని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. మాతృత్వ వందన యోజన, 15వ ఆర్థిక కమిషన్ నిధుల కింద కూడా కిట్‌ల సరఫరాకు కేంద్ర ప్రభుత్వ సాయం లభించే అవకాశం లేదు.

ఈ నేపథ్యంలో ఎంతో ప్రజాదరణ పొందిన పథకానికి అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులనుంచే అందజేయాలని వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన 11 వస్తువులతో కూడిన ప్రతి బేబీ కిట్‌కు రూ.1,410లు ఖర్చవుతుంది. ఈ పథకం కింద పంపిణీ చేసే వస్తువుల్లో దోమతెరతో కూడిన బేబీ బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సబ్బు, సోప్ బాక్స్, బేబీ రాటిల్ టాయ్ ఉంటాయి. రాష్ట్రంలో జరిగే ప్రసవాల్లో సగానికిపైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి.

## టీడీపీ మాజీ ఎంపీ మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): టీడీపీ సీనియర్ నాయకుడు, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న పాలకొండ్రాయుడు చికిత్స పొందుతూ మృతి చెందడం విచారకరమన్నారు. రాజంపేట ఎంపీగా, రాయచోటి ఎమ్మెల్యేగా పనిచేసి ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# హ్యాపీ బర్త్‌డే నిమ్మల..

## ఇరిగేషన్ మంత్రికి చంద్రబాబు ఆశీస్సులు

అమరావతి (చైతన్య రథం): జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హ్యాపీ బర్త్‌డే చెబుతూ ఆశీస్సులు అందించారు. సచివాలయంలో కేక్ కట్ చేయించి.. నిమ్మలకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ -ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుక జరుపుకోవడం.. చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు. జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి నిమ్మల కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తి, ఆశీస్సులతో, క్రమశిక్షణగా నిరంతర సేవతో భవిష్యత్తులో పని చేస్తానని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల పేర్కొన్నారు.





# 20 లక్షల ఉద్యోగాల కల్పనలో మరో మైలురాయి!

- రేపు శ్రీసిటీలో ఎల్‌జి యూనిట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ
- రూ.5,001 కోట్ల పెట్టుబడి, 2వేలమందికి ఉద్యోగావకాశాలు
- రూ.839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు
- యువగళం కీలక హామీ అమలు కోసం లోకేష్ అవిశ్రాంత కృషి



అమరావతి (చైతన్యరథం): రాయలసీమలో మరో కీలక ప్రాజెక్టుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 8వ తేదీ గురువారం భూమిపూజ చేయనున్నారు. అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ సంస్థ తిరుపతి సమీపంలోని శ్రీ సిటీలో వచ్చే ఆరేళ్ళలో వివిధ దశల్లో రూ.5,001 కోట్ల వ్యయంతో తమ యూనిట్ ఏర్పాటు చేయబోతోంది. 2024 సెప్టెంబర్‌లో జపాన్ నుండి వచ్చిన ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు, రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి చేస్తున్న కృషి, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం తీసుకుంటున్న చర్యల గురించి కంపెనీ ప్రతినిధులకు వివరించారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో తమ యూనిట్ నెలకొల్పేందుకు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ముందుకు వచ్చింది. ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఏపీలో కొత్తగా ఏర్పాటుచేసే యూనిట్‌లో తయారవుతాయి. ఎల్‌జి సంస్థ తమ ఉత్పత్తులకు అవసరమైన విడి భాగాలను వేరే దేశాల నుండి తీసుకురావడం కాకుండా ఇక్కడే కంప్రెసర్, మోటార్ కంప్రెసర్, హీట్ ఎక్స్‌చేంజర్, తదితర విడి భాగాలను ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేయనుంది. శ్రీసిటీలో ఏర్పాటుచేసే యూనిట్, అనుబంధ కంపెనీల ద్వారా రాబోయే ఆరేళ్లలో యువతకు 2వేల ఉద్యోగాలు లభిస్తాయి. రూ.839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు ఆరేళ్లలో ఏర్పాటు కాబోతున్నాయి.

### తొలిరోజు నుంచే...

ఎన్నికల అవసరాల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, గద్దెనెక్కాక ప్రజలకిచ్చిన మాటను తుంగలో తొక్కి విచ్చలవిడి దోపిడీ పర్వానికి తెరలేపి విశ్వరూపం చూపిన అరాచక పాలకులను గత అయిదేళ్లలో చూశాం. సాంప్రదాయ రాజకీయ నేతలకు భిన్నంగా యువనేత, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్..ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజునుంచి అనునిత్యం ప్రజల్లో ఉంటూ హామీల అమలు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివిన యువత స్థానికంగా ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసబాట పట్టిన పరిస్థితులను యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన యువనేత లోకేష్... అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించి, వలసలను నివారిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలుకు అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగానే గాక కీలకమైన ఉపాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేవలం 5 నెలల్లోనే శ్రీసిటీలో ఎల్‌జి యూనిట్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు, రాయితీలు ఇచ్చి కంపెనీ ఏర్పాటుకు మార్గం సుగమం చేసారు.

### ప్రణాళికాబద్ధంగా..

రాష్ట్రంలో గత అయిదేళ్ల విధ్వంసక పాలనలో పెట్టుబడిదారుల్లో దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించి వారిని రప్పించేందుకు మంత్రి లోకేష్ అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. చంద్రబాబునాయుడు బ్రాండ్‌తో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి సంస్థలకు, పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత 11నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షల ఉద్యోగాలు కల్పించేలా వివిధ కంపెనీలు ఏపీ ప్రభుత్వంతో ఎంఓయులు చేసుకోవడంలో కీలకపాత్ర వహించారు.

లోకేష్ చొరవతో ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ వంటి ప్రధాన సంస్థలు పెద్దఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇటీవల కృష్ణాజిల్లా మల్లవల్లిలో హిందూజా గ్రూప్ అశోక్ లేలాండ్ వాహనాల తయారీ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభించింది. గతనెలలో ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. రాష్ట్రంలో రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రూ.65వేల కోట్ల విలువైన 500 యూనిట్లు ఏర్పాటు చేయబోతోంది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు మంజూరు చేసేందుకు ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డును బలోపేతం చేశారు. అమెరికా, దావోస్ పర్యటనల సందర్భంగా వందలాది పారిశ్రామికవేత్తలకు కలిసిన మంత్రి లోకేష్... రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను వివరించి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్ర రాజకీయాల్లో యూత్ ఐకాన్‌గా పేరొందిన యువనేత లోకేష్... యువత కలలను సాకారం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా, చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారు.

---

## పాలకొండ్రాయుడు మృతి పార్టీకి తీరని లోటు

**- మంత్రి లోకేష్ సంతాపం**



ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అమరావతి (చైతన్యరథం): మాజీ ఎంపీ, టీడీపీ సీనియర్ నేత సుగవాసి పాలకొండ్రాయుడు మృతి పట్ల సంతాపం విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. పాలకొండ్రాయుడు కుటుంబం నాలుగు దశాబ్దాలుగా పార్టీకి విశేష సేవలందిస్తున్నారన్నారు. రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పాలకొండ్రాయుడు ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. పాలకొండ్రాయుడు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అంటూ ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేడు, రేపు తిరుపతి జిల్లాలో మంత్రి లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధ, గురువారాల్లో తిరుపతి జిల్లాలో పర్య టించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రేణిగుంట విమానాశ్రయా నికి చేరుకుని, 5 గంటలకు సత్యవేడు లోని వీఎంకే కళ్యాణ మండపానికి చేరుకుంటారు. 5.30కు సత్యవేడు నియోజకవర్గంలోని ఉత్తమ కార్యకర్తల తో మంత్రి లోకేష్ సమావేశం అవు తారు. 6.30కు సత్యవేడు నియోజక వర్గం కార్యకర్తలతో సమావేశం అవు తారు. గురువారం ఉదయం 11 గంటలకు శ్రీ సిటీ కి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకూ శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

## పాలకొండ్రాయుడి మృతిపై పల్లా దిగ్భ్రాంతి

**- యువనేత లోకేష్ ఆదేశాలతో హుటాహుటిన రాయచోటి పయనం**

అమరావతి (చైతన్యరథం): మాజీ ఎంపీ, రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగ వాసి పాలకొండ్రాయుడు మృతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శిం చేందుకు హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. వాస్తవానికి బుధవారం కడపలో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రాంగణ భూమిపూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లతో పల్లా శ్రీనివాసరావు సిద్ధ మయ్యారు. అయితే పార్టీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పాలకొండ్రాయుడు మృతివార్త తెలిసి పల్లా శ్రీనివాసరావు తీవ్ర విచారానికి లోనయ్యారు. యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు మహానాడు భూమిపూజ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసి, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు హుటాహుటిన రాయచోటి బయలుదేరారు. తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన పాలకొండ్రాయుడు నేతగా, మానవతావాదిగా ఆదర్శ రాజకీయ జీవితాన్ని గడిపారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని పల్లా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు.

ఇలాఉంటే సత్యవేడు నియోజకవర్గంలో జరగబోయే టీడీపీ కార్యకర్తల సమావేశానికి యువనేత నారా లోకేష్ హాజరుకానుండటంతో, ఆ సమావేశ ఏర్పాట్లను పల్లా గారు సమీక్షించి, సమన్వయకర్తలకు తగిన సూచనలు ఇచ్చారు.

### అంత్యక్రియల్లో పల్లా, మంత్రులు

సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని నివాళి అర్పిస్తారు.

## అరుదైన మైలురాయిని అందుకున్న ఏపీ

- iGOTకర్మయోగిలో మూడో స్థానం
- రికార్డుస్థాయిలో 10 లక్షల మంది నమోదు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అరుదైన మైలురాయిని అందుకుంది. ఉద్యోగుల్లోని నైపుణ్యం, శక్తి సామర్థ్యాలను మరింత పెంపొందించడా నికి కర్మయోగి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వినూత్నమిషన్ ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ట్రైనింగ్ (iGOT) లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ అగ్రతాంబూ లం అందుకుంది. iGOT కర్మయోగి ఆన్ లైన్ పోర్టల్‌లో రికార్డు స్థాయిలో ఏపీలో పది లక్షల మంది పేర్లు నమోదయ్యాయి. దీనితో iGOT కర్మయోగి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో 3వస్థానంలో నిలిచింది. తన శ్రామికశక్తి, నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించడంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ విజయం చాటి చెప్పింది. iGOT కర్మయోగిలో పది లక్షల మందితో దేశవ్యాప్తంగా 3వ స్థానాన్ని పొందిదేశంలోనే తనప్రత్యేకతను ఏపీ నిల బెట్టుకుంది. ఏపీఎస్‌డీపీఎస్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ) ఎగ్జి కూటివ్ డైరెక్టర్ ఆలపర్తి



వెంకటేశ్వరావు నాయకత్వంలో సాధించిన ఈవిజయం,జాతీయ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా శ్రామికశక్తి అభివృద్ధికి రాష్ట్రం చూపిస్తున్న బలమైన నిబద్ధతను చాటిచెబుతోంది.

చైతన్యరథం

# కుతర్కంతో జగన్ ముఠా వేలకోట్ల మద్యం దోపిడీని కప్పిపెట్టుకోలేరు

## జగన్ దోపిడీని చంద్రబాబుకు అంటగట్టి రాసిన అబద్ధమే వందసార్లు రాస్తున్న సాక్షి

అవినీతి విషపుత్రిక సాక్షి 06.05.2025న రెండవ ఫుల్ పేజీ నిండా కుతర్కపు వాదనలు, అంకెల గారిడీలతో వేల కోట్ల మద్యం కుంభకోణాన్ని తారుమారు చేసే విన్యాసం చేశారు. ప్రజలు తమ జీవితంలో జరిగిన యదార్థాన్ని నమ్ముతారుగాని జగన్ మాట, అబద్ధపు రాతల్ని నమ్మరు. చంద్రబాబు పాలన చివరి ఏడాది 2018లో రాష్ట్రంలో 18 వేల లివర్ సమస్య కేసులుండగా... జగన్ పాలన చివరి ఏడాది 2023లో లివర్ చెడిపోయిన రోగుల కేసులు 81 వేలకు ఎందుకు పెరిగాయి? రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో అన్నిరకాల మద్యం రోగుల సంఖ్య 35 లక్షలకు ఎందుకు పెరిగాయి? విషపూరిత మద్యంవల్ల 30 వేల మంది మరణించి, వారి భార్యల మాంగల్యాలు మంటగలిసింది వాస్తవం కాదా? ఏపీలో ఏ ముఖ్యమంత్రి కాలంలో నమోదుకాని మద్యం రోగుల సంఖ్య జగన్ పాలనలోనే ఎందుకు భారీగా పెరిగాయి? నాసిరకం మద్యమే ఇందుకు కారణమనేది అందరికీ తెలిసిన సత్యమే. నాసిరకం మద్యం ఎందుకు అనుమతించారు? వేల కోట్లు కమిషన్ దండుకోవడానికే అని సిట్ విచారణలో ఆధారాలు లభ్యమయ్యాయి. వేల కోట్ల మద్యం దోపిడీ కోసం లక్షలమంది ఆరోగ్యాలను నాశనం చేసే అధికారం జగన్‌కు ఎవరు ఇచ్చారు? మద్య నిషేధం హామీపై మాటతప్పి మడమ తప్పింది వేల కోట్ల కమిషన్ కోసం కాదా? మద్యం ఆదాయాన్ని 25 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టే అధికారం జగన్‌కు ఎవరు ఇచ్చారు. జగన్ తప్ప మరే ఇతర ముఖ్యమంత్రి అయినా మద్యం ఆదాయం తాకట్టు పెట్టిన దాఖలాలు లేవు. ఎవరూ చేయనిది జగన్ ఒక్కడే చేశాడంటే అది మద్యం కుంభకోణానికే అని స్పష్టమౌతోంది. వేల కోట్ల మద్యం కుంభకోణం కోసం లక్షలాది మంది ఆరోగ్యాల్ని నాశనం చేసిన దుర్మార్గాల్ని ఎదుటివారిపై నెట్టి తప్పించుకునేందుకు సాక్షిలో కుతంత్రపు రాతలు రాశారు. వారి రాతలు ఏమిటి? వాస్తవాలేమిటి? పరిశీలిద్దాం..

| సాక్షి కుతర్కపు రాతలు | | నిగ్గు తేలిన నిజాలు | |
|---|---|---|---|
| 1. | వైసీపీ పాలనలో మద్యం అమ్మకాలు పడిపోయాయి. మరి విక్రయాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? | 1. | విక్రయాలు తగ్గాయనేది పచ్చి అబద్ధం. ఒక లారీ మద్యం విక్రయాలు అధికార లెక్కల్లో చూపి రెండు లారీల మద్యం దొంగచాటుగా అమ్మారు. అందుకే నగదులో అమ్మకాలు చేశారు. డిజిటల్ పేమెంట్స్ అనుమతించలేదు. అధికార లెక్కల్లో సిట్ రూ.3,200 కోట్ల కమిషన్‌కు ఆధారాలు సేకరించింది. అనధికార అమ్మకాల లెక్కలోకి సిట్ వెళితే మద్యం కుంభకోణం మరింత భారీగా పెరుగుతుంది. |
| 2. | విక్రయ వేళలు కుదిస్తే లంచాలు ఇస్తారా? | 2. | అధికార విక్రయ వేళలు కుదించింది, దొంగచాటు మద్యం అమ్మకాలు చేసి వేల కోట్ల నగదు తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించింది నిజం. |
| 3. | మద్యం దుకాణాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? | 3. | చూపుడుకు అధికార షాపులు తగ్గించారు. నిజానికి దొంగచాటుగా మొబైల్ షాపులు, బెల్టు షాపులు మొత్తం 4 లక్షలు.. 24 గంటలూ పనిచేశాయి. వీటి ద్వారా వచ్చిన సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు చేరింది. |
| 4. | ఎంపిక చేసుకున్న 4-5 డిస్టలరీలకు మాత్రమే ఆర్డర్లలో 53 శాతం వరకు ఇస్తే లంచాలు ఇస్తారా? | 4. | 4-5 డిస్టలరీల్లో తయారైన నాసిరకం మద్యానికి ఆర్డర్లు ఇచ్చారు కాబట్టి వారు కేసుకు రూ.150 నుండి రూ.600 లంచం ఇచ్చినట్లు ఆధారాలు లభ్యమయ్యింది నిజం. లంచాలు ఇవ్వని ఇంటర్నేషనల్ బ్రాండ్లను తరిమేసింది నిజం. |
| 5. | ఇప్పుడున్న డిస్టలరీలలో అధిక శాతం అనుమతులు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్నవారికి లంచాలు వస్తాయా? | 5. | చంద్రబాబు పాలనలో నాసిరకం మద్యానికి అనుమతించలేదు. నాణ్యమైన ఇంటర్నేషనల్ బ్రాండ్లు చంద్రబాబు పాలనలో ఉండేవి. వీరు లంచాలు ఇవ్వలేమన్నందున జగన్ ప్రభుత్వం వారికి ఆర్డర్లు ఇవ్వలేదు. అందుచేత నాసిరకం మద్యం తాగి 35 లక్షల మంది రోగగ్రస్తులయ్యారు. 30 వేలమంది మరణించడం వల్ల వారి మాంగల్యాలు మంటకలిశాయి. జగన్ ధనపిచ్చికి ఆరోగ్య విపత్తు ఏర్పడింది నిజం. |
| 6. | ఏ ఒక్క డిస్టలరీకి అనుమతి ఇవ్వని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఉన్న వారికి లంచాలు ఇస్తారా? | 6. | రాష్ట్రంలో ఉన్న డిస్టలరీల యజమానుల్ని బెదిరించి వాటన్నింటిని జగన్ ముఠా స్వాధీనం చేసుకొని నాసిరకం మద్యం తయారు చేసి అమ్మింది నిజం. ఇది ప్రజలందరికీ తెలిసిన సత్యమైనా కుతర్కంతో ప్రజల్ని ఏమార్చే ప్రయత్నం చేస్తున్న సాక్షి మీడియా కూడ అవినీతి పుత్రికే. |
| 7. | టీడీపీ గత ప్రభుత్వంలో, ప్రస్తుతం కూడ మద్యం అమ్మకాలు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోనే ఉన్నవి. అవికూడ టీడీపీ వారికి సంబంధించినవే. | 7. | మద్యం షాపులన్నీ టీడీపీ వారివే అనే సాక్షి ఆరోపణ అబద్ధం. ఉదాహరణకు తిరుపతి కార్పొరేషన్ పరిధిలో 57 మద్యం దుకాణాలు ఉండగా అందులో వైసీపీ వారివే 49 షాపులు ఉన్నాయి. లాటరీ ద్వారా షాపులు పారదర్శకంగా కేటాయించడమైంది. జగన్ పాలనలో షాపులన్నీ వారి కంట్రోల్‌లోనే ఉన్నాయి. అందువల్లనే అక్రమ మద్యం వ్యాపారం చేయగలిగారు. |

# పాపం పండింది!

## గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు

- ఓబుళాపురం మైనింగ్ కేసులో తుది తీర్పు
- ఐదుగురిని దోషులుగా ప్రకటించిన నాంపల్లి సీబీఐ కోర్టు
- నలుగురికి ఏడేళ్లు, అప్పటి గనులశాఖ డైరెక్టర్ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష
- ఓఎంసీకి రూ.2లక్షల జరిమానా

హైదరాబాద్: ఓబుళాపురం గనుల్లో ఇనుప ఖనిజాన్ని అడ్డగోలుగా దోచుకున్న వ్యవహారంలో గాలి జనార్ధన్ రెడ్డి పాపం పండింది. ఆయనను దోషిగా ఖరారు చేస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం తుది తీర్పు చెప్పింది. గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించారు. 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఓబుళాపురం మైనింగ్ కంపెనీని దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్ రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. జైలుశిక్ష పడిన గాలి జనార్ధన్‌రెడ్డి సహా నలుగురినీ చంచల్‌గూడ జైలుకి తరలించారు.

### రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు

ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది.

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఏపీకి సీఎంగా ఉన్న సమయంలో అనంతపురం జిల్లా పరిధి కర్ణాటక సరిహద్దులోని డీ హీరేహాల్ మండలంలోని ఓబుళాపురంలో ఉక్కు గనులను గాలి జనార్ధన్ రెడ్డి కంపెనీగా తెర ముందుకు వచ్చిన ఓఎంసీకి కేటాయించారు. నాడు తనకు కేటాయించిన పరిధిని అతిక్రమించిన గాలి.. పరిసర ప్రాంతాలను యథేచ్ఛగా తవ్వేశారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపించాయి. కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో



ఐరన్ ఓర్‌ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారు. రాష్ట్ర సరిహద్దులు కూడా చెరిపేశారు. అందులో భాగంగా గుట్టల్లో ఉన్న ఓ ఆలయాన్ని కూడా గాలి అనుచరులు ధ్వంసం చేశారన్న ఆరోపణలూ వచ్చాయి. అప్పట్లో ప్రభుత్వాలు కూడా పట్టించుకోలేదు. ఈ దశలోనే హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించారు. ఆ తర్వాత ఓఎంసీ అక్రమాలపై రోశయ్య హయాంలో కేసు నమోదు కాగా గనుల కేటాయింపులను రద్దు చేశారు. 2009లో సీబీఐ ఈ కుంభకోణంపై దర్యాప్తు ప్రారంభించింది. అప్పటి సీబీఐ జేడీ లక్ష్మినారాయణ.. గాలి జనార్ధన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకు వచ్చారు.

నాటి నుంచి ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ 2011లో తొలి చార్జిషీట్‌ను నాంపల్లి సీబీఐ కోర్టులో దాఖలు చేసింది. ఈ క్రమంలో గాలితో పాటు శ్రీలక్ష్మి, వీడీ రాజగోపాల్ తదితరులు అరెస్టు కాగా.. ఆ తర్వాత చాలా కాలానికి వారు బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. 14 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసు విచారణలో భాగంగా కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3,400 డాక్యుమెంట్లను పరిశీలించింది. అంతిమంగా మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు నుంచి గనుల దోపిడీ జరిగిన సమయంలో మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి బయటపడ్డారు. ఆమెను నిర్దోషిగా కోర్టు స్పష్టం చేసింది. అలాగే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందం కూడా నిర్దోషిగా బయట పడ్డారు. మరో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని గతంలోనే హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. తుది తీర్పు సందర్భంగా గాలి జనార్ధన్ రెడ్డి తనకు చాలా కంపెనీలు ఉన్నాయని తనపై ఆధారపడి వేల మంది ఉన్నారని తన శిక్ష రద్దు చేయాలని జడ్జిని వేడుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది.

కాగా ఈ కేసులో బెయిల్ కోసం జడ్జిలకు లంచాలు ఇచ్చి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన కేసులు ఇంకా గాలి జనార్ధన్ రెడ్డిపై పెండింగ్ లో ఉన్నాయి.

చైతన్యరథం

# ‘పోలవరం’తోనే రాష్ట్ర అభివృద్ధి

- ప్రాజెక్టు పూర్తితోనే నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం
- పెండింగ్ డిజైన్స్‌కి వెంటనే అనుమతులు ఇవ్వాలి
- లక్ష్యానికి ముందే ప్రాజెక్ట్ పూర్తికి సహకరించండి
- నిపుణుల బృందంతో మంత్రి నిమ్మల



పోలవరం (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవినాభావ సంబంధం ఉందని విదేశీ నిపుణుల బృందానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. అలాగే జాతీయస్థాయిలో నదుల అనుసంధానానం, పోలవరం ప్రాజెక్టు విడదీయలేని పరస్పర ఆధార ప్రాజెక్టులుగా మంత్రి అభివర్ణించారు. అందువల్లనే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం పై ప్రత్యేక దృష్టి నిలిపారని మంత్రి వివరించారు.

పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి సాంకేతిక సలహాలు ఇవ్వడానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని నిపుణుల బృందానికి తెలియజెప్పారు.

ముందు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2027 కల్లా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. అందువల్ల మీరంతా సహకరించి లక్ష్యాని కంటే ముందుగా పూర్తయ్యేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్–2 డి వాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. నిపుణుల బృందంతో మాట్లాడి సాంకేతిక వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని నిపుణుల బృందం దృష్టికి మంత్రి తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. అలాగే అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో మూడుసార్లు పోలవరం ప్రాజెక్టుని ఆయన సందర్శించారన్నారు. అంతేకాకుండా పనుల షెడ్యూల్‌ని నిర్ణయించి ప్రతి 15 రోజులకు ఓసారి సచివాలయంలో సమీక్షిస్తున్నారన్నారు. అందువల్లనే పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి.. పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉందన్న అంశాన్ని మంత్రి వారికి విశదీకరించారు. అందులో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే కరువు ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ కు గోదావరి జలాలు తరలించడం సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికే గ్యాప్–2 లో డి వాల్ నిర్మాణం పనులు, ఎగువకాఫర్ డ్యామ్ బలోపేతం చేయడానికి వీలుగా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గ్యాప్ –1, గ్యాప్ –2,తో పాటు మిగిలిన పనులకు సంబంధించిన డిజైన్స్‌కు, త్వరితగతిన అనుమతులు ఇస్తే, అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయగలుగుతామని నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల కోరారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ, సిడబ్ల్యూసి, పిపిఏ, ఆఫ్రి, నిర్మాణ ఏజెన్సీలు సమన్వయం తో పని చేస్తూ లక్ష్యానికి ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు సూచించారు.







# వేసవిలో తాగునీటి సమస్య రావొద్దు

- అన్ని గ్రామాల్లో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి
- అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా పని చేయాలి
- కొండపి నియోజకవర్గ సమీక్షలో మంత్రి డోలా



ప్రకాశం/ తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, ఈపీఆర్డీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి సరఫరా, విద్యుత్, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రెయిన్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ....వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య ఉండకూడదు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలి. సైడ్ కాలువలు, డ్రెయిన్లలో పూడిక తీసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. అన్ని గ్రామాల్లో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి. అన్ని గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. ప్రజలకు జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు చేపట్టాం. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తోందని మంత్రి డోలా అన్నారు.

## భూముల కబ్జాపై సజ్జల సమాధానం చెప్పాలి

### - సోమిరెడ్డి ఫైర్




అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ సజ్జల భూ కబ్జా పర్వంపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడు పైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూములు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

## కడపలో నేటి మహానాడు ప్రాంగణ భూమిపూజ వాయిదా

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో కడపలో బుధవారం జరగాల్సిన మహానాడు ప్రాంగణ భూమి పూజను వాయిదా వేశారు. భూమి పూజకు సంబంధించి తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు,

# జగన్‌రెడ్డి..విద్యుత్ కొనుగోళ్లలో ఇదీ మీ ఘనకార్యం

- యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై పకోడి ఛానల్, కరపత్రికలో అబద్ధాల ప్రచారం
- వాస్తవాలు వివరించేందుకు ఆధారాలతో ముందుకు వచ్చాం
- 2022లో వైసీపీ పాలనలో యూనిట్ రూ.5.12కు ఒప్పందం
- మేము రూ.4.60లకే తగ్గించి చేసుకుని ప్రజాధనం ఆదా చేశాం
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఖజానాకు రూ.2,719 కోట్లు ఆదా
- ప్రజలపై భారం తగ్గించడం జగన్‌రెడ్డికి నేరంలా కనిపిస్తుందా?
- పీక్ అవర్స్‌లో రూ.11.78తో మీరు కొనడం న్యాయమా?
- రూ.4.60లకే తగ్గించి కొంటే మాది అన్యాయమా?
- నాడు కోర్టు అక్షింతలు వేస్తే తప్పు ఒప్పుకున్నది మరిపోయారా?
- కుంభకోణాల్లో వైసీపీ నేతలు తిన్నదంతా బయటకు వస్తుంది
- ప్రజల దృష్టి మరల్చేందుకే ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారు
- తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆత్మగా ఉన్న వ్యక్తికి
- నేడు పట్టిన గతే త్వరలో జగన్‌రెడ్డికి పట్టే రోజు దగ్గరలోనే ఉంది
- వారంతా గతంలో జైల్‌మెట్స్..మళ్లీ చక్కగా ఒకే జైల్లో ఉంటారు
- ప్రజల నడ్డి విరిచి దోపిడీ చేయడం, రాష్ట్ర నాశనమే వారి నైజం
- జగన్‌రెడ్డి బుద్ధి ఎలాంటిదో ప్రజలు వాస్తవాలు గ్రహించాలి
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



మంగళగిరి (చైతన్యరథం): యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై జగన్‌రెడ్డి పకోడి ఛానల్, కరపత్రికలో విషం చిమ్ముతూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని స్వచ్ఛాం ధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 నవంబ రు 24న వైసీపీ ప్రభుత్వం యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ వారితో యూనిట్ రూ.5.12 చొప్పున ఒప్పందం చేసుకుంటే మేము రూ.4.60లకే ఒప్పందం చేసుకుని ప్రజాధనాన్ని ఆదా చేశామన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్లు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా రూ.2,719 కోట్లు తగ్గించడం జగన్‌రెడ్డికి నేరమా? అని ప్రశ్నించారు. రకరకాల కుంభకోణాల్లో వైసీ పీ నేతలు తిన్నదంతా బయటకువస్తుందని.. జగన్‌రెడ్డికి గతంలో ఆత్మగా వ్యవహరించి న వ్యక్తికి నేడు పట్టిన గతే జగన్‌రెడ్డికి కూడా త్వరలో పడుతుంది..వారందరూ జైల్‌మె ట్స్..త్వరలోనే జైల్లో మళ్లీ సంతోషంగా కలుసుకుని కబుర్లు చెప్పుకోవచ్చన్నారు. రకరకా ల కుంభకోణాల్లో పీకలోతుల్లో కూరుకుపోయి బయటకు వచ్చే దారిలేకుండా.. కుడితిలో పడిన ఎలకల్లా కొట్టుకుంటున్నారు. లిక్కర్ స్కామ్‌తో పాటు అనేక కుంభకోణాల్లో దర్యా ప్తు సంస్థలు చేస్తున్న దర్యాప్తుతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వారి అవినీతి దందాలను కప్పెట్టుకునేందుకు ప్రజల దృష్టిని మరల్చేందుకు యాక్సిస్ రెన్యువ బుల్ ఎనర్జీ ఒప్పందాలపై విషప్రచారం చేస్తున్నారు. ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ ఆదేశానుసారం యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం ముందడు గు వేస్తుంటే పెద్దఎత్తున అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని నష్టం చేస్తుందని..అకారణంగా మోయలేని భారం మోపుతుందని..యూనిట్‌కు రూ.4.60 చొప్పున కొనుగోలుకు 25 సంవత్సరాలకు పీపీఏ చేసుకోవడం ద్వారా చంద్ర బాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద కుంభకోణానికి తెరలేపిందని తప్పుడు రాతలు రాయిస్తున్నారని ధ్వజమెత్తారు.

### పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల రద్దుపై గత ప్రభుత్వానికి అక్షింతలు

గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటివరకు ఉన్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లను అన్నింటి ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 35ను 2019 నవంబర్ 18న జగన్‌రెడ్డి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ జీవో విడుదల చేసిన తరువాత నాడు పెద్దఎత్తున చర్చ జరిగింది. అంతే కాకుండా అంతర్జాతీయ వేదికలపై కూడా మన దేశాన్ని నిలదీశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ దావోస్‌లో ఆనాటి కామర్స్ మినిస్టర్ పీయూస్ గోయల్‌ను చాలా గట్టిగా నిలదీ శారు. మీ దేశంలోని ఒక రాష్ట్రంలో ఇలా అకారణంగా పీపీఏలను రద్దు చేస్తే మేము ఎలా పెట్టుబడులు పెట్టాలని ప్రశ్నించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో కేంద్రం నాడు రాష్ట్రానికి అక్షింతలు వేయడంతో వైసీపీ ప్రభుత్వం రిలీజ్ చేసిన జీవో 35ను ఉపసం హరించుకుంటూ.. ఇక ముందు చేసుకోబోయే ఒప్పందాలకు మాత్రమే అది వర్తిస్తుంద ని.. గతంలో చేసుకున్న ఒప్పందాలపై ప్రభావం ఉండదని దాన్ని సవరించుకుంటున్నా మని మళ్లీ జీవోను విడుదల చేశారు.

### తప్పయిందని కోర్టులో ఒప్పుకున్నారు

పీపీఏలను రద్దు చేయడంతో ఆ కంపెనీలు న్యాయస్థానాలకు వెళ్లాయి. హైకోర్టులో పిటిషన్‌లపై విచారణ జరుగుతున్న సందర్భంలో 2022 ఆగస్టులో నాడు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక అఫిడవిట్‌ను కోర్టులో ఫైల్ చేశారు. ఆ అఫిడవిట్‌లో స్పష్టంగా తాము కచ్చితంగా గతంలో చేసుకున్న ఒప్పందాలు ముందుకు తీసుకెళతామని.. కేసుల నుంచి ఉపశమనం కల్పించాలని కోర్టును అభ్యర్థించారు. గతంలో చేసుకున్న పీపీఏలను కొనసా గిస్తామని ఎప్పుడైతే జగన్‌రెడ్డి ప్రభుత్వం చెంపలు వేసుకుని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందో దానిపై 16.08.2022న కోర్టు పిటిషన్‌లను క్లోజ్ చేస్తూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. హైకోర్టు తీర్పు ఇచ్చాక నాటి జగన్‌రెడ్డి ప్రభుత్వం యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ వారితో 2022 నవంబర్ 24న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకుంది. ఈ పీపీఏ లో ఆ సంవత్సరానికి సంబంధించి సీఓడీ (కమర్షల్ ఆపరేటింగ్ డేట్) ఏదైతే ఉందో ఫిక్స్‌డ్ రేట్ ఆఫ్ పూల్డ్ కాస్ట్ ప్రకారం యూనిట్‌కు చెల్లిస్తామని వారు చేసుకున్న అగ్రి మెంట్‌లో స్పష్టంగా ఉంది. వీళ్లు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం 2022-2023, 2023 -2024కు సంబంధించి ఏపీఈఆర్సీ వాళ్లు నిర్ణయించిన ధర రూ.5.12లు. జగన్‌రెడ్డి ప్రభుత్వం 2022 నవంబరులో యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ వారితో యూనిట్‌కు రూ. 5.12 చొప్పున అగ్రిమెంట్ చేసుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం రూ.4.60 పైసలకే యూనిట్ ధరను తగ్గించి అగ్రిమెంట్ చేసుకుంటే మమ్మల్ని ఏ విధంగా వైసీపీ నేతలు ప్రశ్నిస్తారు? అని మండిపడ్డారు. జగన్ పాలనలో చేసుకున్న దానికంటే మేము 52 పైస లు దగ్గించి అగ్రిమెంట్ చేసుకుంటే వారికి ప్రశ్నించే నైతిక హక్కు ఎక్కడిదని అవినీతి బురద పత్రిక, జగన్‌రెడ్డి, ఆయన తొత్తులను ప్రశ్నిస్తున్నా.. నేను చూపించిన ఆధారాలను మీరు కాదనగలరా? అని నిలదీశారు. రాష్ట్ర ప్రజలపై భారం పడేలా ఆనాడు యూనిట్ కు రూ.5.12 పైసలతో పీపీఏ చేసుకోవడం వాస్తవం కాదా? మొన్న ఏపీఈఆర్సీ వాళ్లు విడుదల చేసిన ఫైనల్ జడ్జిమెంట్‌లో కూడా ఇదే ఉంది. మళ్లీ ఏ విధంగా తప్పుడు రాతలు రాస్తున్నారు? మీలో ఏ మాత్రం నిజాయితీ మిగిలి ఉన్నా ఏపీఈఆర్సీ జడ్జిమెంట్ కాపీలో ఉన్న ఆధారాలను మీ పత్రికలో ప్రచురించగలరా? రూ.5.12లతో మీరు చేసు కున్న పీపీఏని ఈ ఏడాది మార్చి 12న మేము అమెండ్‌మెంట్ చేసి రూ.4.60 పైసలకు తగ్గించడం పెద్ద నేరమా? రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా రూ.2,719 కోట్లు తగ్గిం చడం జగన్‌రెడ్డి దృష్టిలో పెద్ద నేరమటా? ఆయనకు ఇష్టమైన పని ఏంటంటే ప్రజల నడ్డి విరిచి దోచుకోవడమేనని ధ్వజమెత్తారు.

### ప్రజలను మభ్యపెట్టేలా నీచపు రాతలు

చంద్రబాబు ఎప్పుడూ రాష్ట్ర హితం కోసం ఆలోచిస్తారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపకుండా..రాష్ట్ర ఖజానాపై భారం మోపకుండా పరిపాలన చేయాలన్నదే చంద్రబాబు విజన్ అదే కూటమి సర్కార్ ఎంచుకున్న పంథా. వైసీపీ నేతల్లా అడ్డగోలుగా దోపిడీ మాకు రాదు. ప్రస్తుత మార్కెట్ ధరలకంటే యాక్సిస్ రెన్యువబుల్ ఎనర్జీకి ఎక్కువ రేటు కు పీపీఏ చేసుకున్నామని జగన్‌రెడ్డి కరపత్రికలో వచ్చే రాతలు అన్ని పచ్చి అబద్ధం. ఇవాళ ఎఫ్‌డీఆర్‌ఈ(ఫార్మ్ అండ్ డిస్పార్చబుల్ రెన్యువబుల్ ఎనర్జీ) ప్రాజెక్టుకు ఉన్న ధరల కంటే మేము చేసుకున్న పీపీఏ రేటు తక్కువే. గత ఎన్నికల్లో 11 సీట్లకు కుదేసినా వైసీపీ నేతలు బుద్ధి మార్చుకోకుండా పచ్చి అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఏపీఈఆర్సీ జడ్జిమెంట్ కాపీలోని నాలుగులైన్లు తీసుకుని ట్రాన్స్‌కో వారి వల్ల కాదన్నదని అసలు నిజాన్ని పక్కనపెట్టి పచ్చి అబద్ధపు రాతలను రాస్తున్నారు. ట్రాన్స్‌కో వద్ద బ్యాటరీ స్టోరేజ్ ఫెసిలిటీస్ లేవని చెబుతోంది. ఆ స్టోరేజ్ బాధ్యత డెవలపర్‌ది అని.. ఆ ఖర్చు డెవలపరే పెట్టుకోవాలని జడ్జిమెంట్ కాపీలో ఉంది..ఈ నిజాన్ని దాచిపెట్టి ప్రజలను మభ్య పెట్టేలా నీచ రాతలు రాస్తున్నారు. 2022-23లో ఈవినింగ్ పీక్ అవర్స్‌లో యూనిట్ రూ.11.78 పైసలకు కొన్నారు. ఇది కూడా ఏపీఈఆర్సీ డేటానే. పీక్ అవర్స్‌లో రూ.11.78 కొనడం న్యాయమా? రూ.4.60 కొనడం న్యాయమా? ఇదే మీ ఘనకార్యం జగన్‌రెడ్డి. యావరేజ్‌న పీక్ అవర్స్‌లో మీరు కొనుగోలు చేసింది యూనిట్ రూ.9.30 పైసలు. జగన్‌రెడ్డి పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలి. జనాలను ఏదో ఒక రకంగా డైవర్ట్ చేయాలని చూస్తే ఇలానే ఆధారాలతో నిర్భయంగా ప్రజల ముందుకు వస్తాం. ఏ తప్పు చేయలేదు కాబట్టే ఇన్ని డాక్యుమెంట్లు చూపించి మాట్లా డుతున్నాం. పకోడి టీవీలో అబద్ధాలు ప్రచారం చేసి కరపత్రికలో ప్రభుత్వం మూగబో యిందని తప్పుడు రాతలు రాస్తున్నారు.. బుల్లెట్ ఎప్పుడు పేల్చామని కాదు. దిగిందా లేదా అనేలా వచ్చి సమాధానం చెబుతాం. ఊరికే మమ్మల్ని గిల్లి నీకు నీవే చెంపలు వాయించుకోకు జగన్‌రెడ్డి అని హితవుపలికారు. ప్రజలు ఈ వాస్తవాలు గ్రహించాలి.. జగన్‌రెడ్డి బుద్ధి ఎలాంటిదో తెలుసుకోవాలని కోరారు.

# నేటి నుంచి కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు

- జూన్‌లో స్మార్ట్ కార్డుల జారీకి సన్నాహాలు
- మార్పులు చేర్పుల నమోదుకు అవకాశం
- కార్డులలో అందుబాటులో ఆరురకాల సేవలు
- సచివాలయాల్లో నమోదుకు అవకాశం
- వారం తర్వాత వాట్సాప్ గవర్నెన్స్‌లోనూ సేవలు
- తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- పాఠశాలలు, వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్




అమరావతి (చైతన్యరథం): కొత్త రేషన్‌కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులు తదితర ఆరు రకాల సేవలకు బుధవారం నుంచి అవకాశం కల్పిస్తున్నట్లు పౌరసరఫరా ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నూతన రేషన్‌కార్డుల జారీ, కార్డుల విభజన, చిరు నామా మార్పు, సభ్యుల చేర్పులు, ఉన్న వారి తొల గింపు, కార్డుల సరెండర్ వంటి ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఇందు కోసం దగ్గర లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. వారం తర్వాత వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసు కునేందుకు అవకా శం కల్పించనున్నట్లు తెలిపారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రేషన్‌కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంగ ళవారం సచివాలయం నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి మీడి యాతో ఆయన వివరాలు వెల్లడించారు. 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయా ల్సిందిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగింద న్నారు. ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదే శాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈకేవైసీ ప్రక్రియ వల్ల నూతన రేషన్‌కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటివరకు 94.4 శాతం మేర ఆ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రేషన్ కార్డులు ఉన్నాయని, ఇందులో దాదాపు 4,24,59, 028 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలకు, 80 ఏళ్ల పైబడిన వారికి ఈకేవైసీ చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడంతో దాదాపు 6,45,765 మందికి ఈకేవైసీ చేయలేదన్నారు. అదేవి ధంగా ఇప్పటికే 3,94,08,070 మంది కార్డులలో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్‌కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు. ఆ కార్డుల పై కుటుంబసభ్యుల వివరాలు అన్నీ ఉంటాయని, ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయని తెలిపారు. డాటా బేస్‌కు ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్‌లో ఆటోమేటిక్‌గా డాటా కూడా అప్డేట్ అవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల ఉభయగోదావరి జిల్లాల్లో దాదాపు 7 సెంటీమీటర్ల వరకూ వర్షపాతం నమోదు అయిం దని, పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దీపం-2 పథకం కింద నేటికి 1,50,19,303 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని, సిలిండర్ డెలివరీ చేసిన కొన్ని గంటల్లోనే రాయితీ సొమ్మును లబ్ధి దారుల ఖాతాల్లోకి జమచేయడం జరు గుతుందని వివరించారు. జూన్ 12 నుంచి రాష్ట్రంలోని 41 వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ వసతిగృహాలకు ఫైన్ క్వాలిటీ రైస్ 25 కిలోల బ్యాగ్‌లను ప్రతినెలా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో అర్జీల స్వీకరణ**

టెక్కలి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వేస్తున్నాయి. నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయా లని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచిం చారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభు త్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతు ల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోగి మృతికి కారణమైన వైద్యులపై విచారణ

- వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆదేశం
- 2022లో ప్రైవేట్ ఆసుపత్రిలో సర్జరీ ఘటన




అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల నిర్వహించాల్సిన సమ యంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సర్జరీ చేసి రోగి మృతికి కారణమైన ఇద్దరు ప్రభుత్వ వైద్యులపై సమగ్ర విచారణ చేపట్టాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. 2022లో జరిగిన ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన మంత్రి ఇద్దరు వారి పై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఎం.చక్రధర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (అన స్తీషియా) ఎస్.రాకేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయాల్సిన సమయంలో ప్రైవేట్ ఆసుప త్రిలో ఒక రోగికి శస్త్రచికిత్స చేశారు. కొన్నిరోజుల తర్వాత రోగి మరణించాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా రోగి మరణించాడని అతడి బంధువులు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోప ణకు సంబంధించి లిఖిత పూర్వక వివరణ అందచేసిన వైద్యులు తాము మానవతా దృక్పథంతో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేశామని.. ఇందులో తమ వైపు నుంచి ఎటువంటి తప్పు లేదని వివరణ ఇచ్చారు. అంతేకాక తాము ఈ చర్యకు క్షమాపణ కోరుతూ అప్పట్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యుల హాజరు, క్రమశిక్షణపై దృష్టి సారించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ వారి వివరణను తిరస్కరించి కఠిన చర్యలకు ఆదేశించారు.

## పాలకొండ్రాయుడి మృతి టీడీపీకి తీరనిలోటు

**మంత్రి మండిపల్లి నివాళి**



రాయచోటి, (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత పాలకొండ్రాయుడి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సుగవాసి పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు రాయచోటి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించారని, రాజంపేట నియోజకవర్గానికి ఒకసారి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఎంపీగా ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చినప్పటినుండి పాలకొండ్రాయుడును గమనిస్తూ ఉండేవాడినని ఆయన చేసిన మంచి పనుల వల్ల ఎంతో స్ఫూర్తి పొందానన్నారు. అటువంటి మహోన్నతమైన నాయకుడిని పోగొట్టుకోవడం టిడిపి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయన మరణాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు.

## నిషేధిత భూములకు విముక్తి

**సర్కారువారితోట కాలనీవాసులకు మినహాయింపు: ఉత్తర్వులు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం(చైతన్యరథం): ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములుగా ఉండిపోయిన 22(ఏ) నిషేధిత జాబితాలోని భూములకు విముక్తి కలిగించి వాటిపై సర్వహక్కులు కల్పిం చామని గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగ ళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణతో కలిసి మచిలీపట్నం నగరంలోని 4, 5 డివిజన్ల సర్కారు వారి తోట పరిధిలో ఉన్న సెక్షన్ 22 (ఏ)లో నమోదు కాబడిన భూములకు మినహాయింపు ఉత్తర్వు లు విడుదల చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రిటిష్ వారి కాలంలో ఏర్పాటై సర్కార్ వారి తోటగా పిలవబడిన ఈ ప్రాంతంలోని భూములు 22(ఏ) నిషేధిత జాబితాలో ఉండటం వల్ల కాలనీవాసులకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఇప్పటివరకు అవకాశం లేకపోయింద న్నారు. అత్యవసర సమయంలో రుణాలు కోసం లేదా అమ్ముకోవడానికి సాధ్యపడక ప్రజ లు ఎన్నో ఇబ్బందులను పడ్డారని మంత్రి గుర్తు చేశారు. అటువంటి ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించడానికి, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీ ప్రకారం నేడు వారి భూములను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగించి దాదాపు 340 మందికి పూర్తి హక్కులు కల్పించి అందుకు సంబంధించిన ఉత్తర్వులు వారికి అందించడం జరిగిందన్నారు. రహదారులు, పార్కులు, చర్చిలు, ఆలయాలు తదితర కమ్యూనిటీ ఆధారిత భూములను సబ్ డివిజన్ చేసి వ్యక్తిగత భూములకు ప్రత్యేక సర్వే నెంబర్ కేటాయించడం జరిగిందన్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగింపు ప్రక్రియకు జిల్లా కలెక్టర్ ఎనలేని కృషి చేసి సహకారాన్ని అందించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మిగతా ప్రాంతాలలో కూడా రెవెన్యూ సమస్యలున్న భూములను గుర్తించి వారికి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం వారి భూములను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి చట్టబద్ధంగా తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు పూర్తి హక్కులు కల్పించింద న్నారు. అనంతరం కాలనీవాసులు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీవో కె.స్వాతి, మచిలీపట్నం వ్యవసా య మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని, కార్పొరేటర్ చాయాదేవి, మచిలీపట్నం నార్త్ మండలం తహసీల్దార్ నాగభూషణం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసా ద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర మున్సిపల్ కమి షనర్ బాపిరాజు, మాజీ డిప్యూటీ కలెక్టర్ విజయ్‌శేఖర్, పార్టీ ఇన్‌చార్జి రత్నాకర్, మాజీ కౌన్సిలర్ చంటి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకంలో 20శాతం వృద్ధి లక్ష్యం

- సీఎం దిశానిర్దేశం మేరకు కార్యాచరణ ప్రణాళికలు
- అందుకు అనుగుణంగా పర్యాటక ప్రగతి సాధిస్తాం
- ఆరు ప్రాంతాల్లో 180 టెంట్‌లతో టెంట్ సిటీస్
- పర్యాటకుల కోసం త్వరలోనే హౌస్ బోట్స్
- ఐల్యాండ్‌లను అభివృద్ధి చేసేందుకు చర్యలు
- రాష్ట్రంలో 500కు పైగా హోమ్ స్టేల గుర్తింపు
- పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20శాతం వృద్ధి సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం సలహాలు సూచనల మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ప్రత్యేకించి టూరి జం ఫెస్టివల్ క్యాలెండర్, నైట్ సఫారీ, డాల్ఫిన్ షోలు, 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్ ఏర్పాటు వంటి పలు ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతినెలా పర్యాటక ప్రగతికి సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రికి అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక కేంద్రాలను సమగ్రం గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించి డీపీఆర్‌లు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తద్వారా వాటిని అమలు చేసి రాష్ట్రానికి పర్యాటక శోభ తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నా రు. కేంద్ర పథకాల ద్వారా వచ్చే నిధులతో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి త్వరితగతిన అనుమతులు, రాయితీలు ఇచ్చి ప్రాజెక్టులు త్వరగా పట్టాలెక్కేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అరకు, గండికోట సహా 6 ప్రాంతాల్లో 180 టెంట్‌లతో టెంట్ సిటీస్ ఏర్పాటు చేసే చర్యలు ప్రారంభించినట్లు వివరించారు. రాజమండ్రి, విజయవాడ, బెరంపార్క్, సూర్యలంకలో పర్యాటకుల కోసం త్వరలోనే హౌస్ బోట్స్‌ను అందుబాటులోకి తీసుకొా స్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి చెందిన హోటళ్లు, రిసార్టులను అప్‌గ్రేడ్ చేయడమేగాక కొత్తగా మరికొన్నింటిని అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యా టక రంగాన్ని ఆకట్టుకునేలా మెగా ఈవెంట్స్, నేషనల్ ఫెయిర్స్, ఇంటర్నేషనల్ ఫెయి ర్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రోప్‌వేల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కి పైగా హోమ్ స్టేలు గుర్తించామన్నారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

- అత్యంత వైభవంగా పునర్నిర్మాణ ప్రారంభోత్సవం
- ప్రజలను మభ్యపెట్టేందుకే సాక్షిలో విషప్రచారం
- నిర్మాణాన్ని ఓర్వలేక తప్పుడు రాతలు
- వేదనలో ఉంది జగన్‌రెడ్డి దోపిడీ ముఠానే
- మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

మంగళగిరి (చైతన్యరథం): దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి రూపుది ద్దుకోనుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అమరావతి పున ర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మించబోతున్నాం. ఇందుకు చంద్రబాబు కష్టం చాలా ఉంది..మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషి కూడా ఎనలేనిదన్నారు. ప్రధాని మోదీ 74 పనులకు రూ.49 వేల కోట్లతో శంకుస్థాపన చేయడం హర్షదాయకమని, ఈ నిర్మాణా లు రాష్ట్ర అభివృద్ధికి, వికసిత భారత్‌కు బలమైన పునాదులుగా పేర్కొన్నారు. రాజధాని పనులు ప్రారంభమైనప్పటి నుంచి జగన్ ముఠా గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ప్రారంభ మైందన్నారు. 'వేదనలో రాజ్యం-వేడుకలో రాజధాని' అని అవినీతి పత్రిక సాక్షిలో రాశా రు. అశేష జనవాహిని తరలివచ్చి వేడుకగా రాజధాని పున:ప్రారంభమైతే రాజ్యం వేదనలో ఉన్నట్లు ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో కేసులు, ధన , ప్రాణనష్టాలు జరిగాయి. ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. మాట తప్పను, మడమ తిప్పను అంటూ అమరావతికి 30 వేల ఎకరాలు కావాలని చెప్పి మాట తప్పి మడమ తిప్పాడు. జగన్ చెప్పిన మాటలు అసెంబ్లీ రికార్డులు తిరగేస్తే తెలుస్తాయి. ప్రజల ను మభ్య పెట్టేందుకు సాక్షి పత్రికలో ఉన్న దాన్ని వక్రీకరించి విషప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చలం చెప్పిన చందంగా 'కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ - ప్రపంచపు బాధంతా శ్రీశ్రీ బాధ' అన్న సూక్తి జగన్, అతని ముఠాకు సరిగ్గా సరిపోతుంది. జగన్ దోపిడీ ముఠా ప్రస్తుత బాధలను రాష్ట్ర బాధగా రుద్దే కపట ప్రచారం చేస్తున్నారు. జగన్ పాలనలో ధన, మాన, ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కోల్పోయి వేదనకు గురైన రాష్ట్ర ప్రజలందరూ స్వేచ్ఛతో సంతోషంగా ఉన్నారు. మితిమీరి దోపిడీ చేసిన జగన్ ముఠా మాత్ర మే వేదనలో ఉంది. రాష్ట్ర ప్రజల వేడుక కోసం, పొరుగు రాష్ట్రాల రాజధానులకు దీటైన రాజధాని నిర్మాణం కోసం, దేశమంతా గుర్తించేలా ఆంధ్రుల రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారు. జగన్ తన హయాంలో అమరావతిని అటకెక్కించి రాష్ట్రాన్ని కుళ్లబొడిచారని మండిపడ్డారు.

## దుర్యోధనుని మితిమీరిన అసూయతోనే కురువంశం నాశనం

ఫ్యాక్షనిస్టు కాకుండా ప్రజా నాయకుడైతే అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాలను అభిమా నించాలి. విద్వేషం, అసూయ లాంటి వినాశకర లక్షణాలకు దూరంగా ఉంచాలి. అన్ని పార్టీలు ఆమోదించిన అమరావతిపై జగన్ ముఠా ఎందుకు దాడి చేస్తోందో తెలియడం లేదు. అందరిదీ ఒకదారి అయితే ఉలిపి కట్టెది మరోదారి అన్న విధంగా లేదా? జగన్ ఐదేళ్ల పాలనలో మితిమీరి దోపిడీ చేశారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారు. మద్యం ధరలు పెంచి లక్ష కోట్ల కుంభకోణం చేశారు. ఇలా నేరాలు చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నది కూటమి ప్రభుత్వం. ఈ దోపిడీ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొట్టే కుట్రలు చేస్తున్నది జగన్ ముఠా అని ధ్వజమెత్తారు. తమ కంట్లో ఉన్న దూలాలని కప్పేట్టుకునేందుకు ఎదుటివారి కంట్లో లేని



నలుసులు వెతికే కుతంత్రం చేస్తున్నది. ఇం దులో భాగమే అమరావతిపై విద్వేష ప్రచారం. నేటి ధరలకు అనుగుణంగా అంచనాలు సవరించడం ప్రతి ప్రభుత్వం చేస్తున్నదే. జగన్ కూడా అంచనాలు రెట్టింపు చేసిన పను లు ఎన్నో ఉన్నాయి. రుషికొండ నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ.20 వేలకు పైగా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చు చేసింది? అమరావతిలోని దానిలో సగం కన్నా తక్కువ ఖర్చుతో నిర్మాణాలు చేస్తుంటే పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## అమరావతిపై దుష్ప్రచారం

జగన్ తన హయాంలో సర్పంచులపై గొడ్డలివేటు వేశాడు. గ్రామాలలో చల్లడానికి బ్లీచింగ్‌కు కూడా నిధులివ్వలేదు. కట్టడాలేమీ కట్టలేదు. ఐదు నియోజకవర్గాల్లో సమాన భాగంగా అమరావతిని నిర్మిస్తుంటే..వరదలు వస్తే అమరావతి మునిగిపోతుంది, అమ రావతి కాదు కమ్మరావతి అంటూ విషప్రచారం చేస్తూ దళిత రాజధాని అమరావతిని కుళ్లబొడిచారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను కూడా రద్దు చేశారు. వైసీపీ ఇచ్చి న వాగ్దానాలను తుంగలో తొక్కింది. అసెంబ్లీ సాక్షిగా 2019 డిసెంబర్ 17న ఎక్కడో దక్షిణాఫ్రికాలోని మూడు రాజధానుల నమూనాను తెచ్చారు. ఇది ఫెయిల్డ్ కాన్సెప్ట్. అలాంటి దాన్ని తెరమీదకు తెచ్చి అమరావతిపై విషప్రచారం చేస్తూ కాలం వెళ్లబుచ్చారు. జగన్ పాలనలో అంతా విధ్వంసం. కోర్ క్యాపిటల్ అమరావతిని తుంగలో తొక్కి అణగ దొక్కారు. అమరావతి ప్రాంతంలో భూకం పాలొస్తాయని బురదజల్లి దుష్ప్రచారం చేశా రని పేర్కొన్నారు.

## రాజధాని కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారు

అమరావతి 2.0కు 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేశారు. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నేలపాడులో జీ ప్లస్ రూ.18 కోట్లతో 12 టవర్స్ రాబోతున్నాయి. దీనికి రూ.856 కోట్లు ఇన్వెస్ట్ చేస్తారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. 30 శాతం అసంపూర్తిగా ఉన్నాయి. జగన్ హయాం లో హ్యాపీనెస్ట్ భవనాలను శిథిలావస్థకు తీసుకెళ్లారు. వాటిని కూడా రూ.450 కోట్లతో పునర్నిర్మించడానికి హ్యాపీనెస్ట్ సంస్థ ముందు కొచ్చింది. జీ ప్లస్ వన్‌లో 72 బంగ్లాలు రాబోతున్నాయి. ఇందుకు రూ.419 కోట్లు మంజూరు చేశారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ఐకానిక్ భవనాలుగా తీర్చిదిద్దబోతున్నాం. అమరావతికి మిగులు భూమిపై వచ్చే ఆదాయంతో 175 నియోజకవర్గాలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేయొచ్చని తెలిపా రు. చంద్రబాబు రాత్రింబవళ్లు రాజధాని కోసం శ్రమిస్తున్నారు. ఆయన ఒక విజనరీ లీడర్. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ అమరావతి రాజధాని నిర్మాణానికి కలిసి మెలసి ముందుకెళ్లాలి. సౌత్ ఇండియాలో బెస్ట్ క్యాపిటల్‌గా మారాలి. అమరావతి మహిళా రైతుల కృషి కూడా మరువలేనిది. వైసీపీ హయాంలో ప్రజలకు చెందాల్సిన వాటి గురించి ప్రజా ప్రతినిధిగా వెళ్లి అడిగితే విలువ ఉండేది కాదు. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు..అడగకముందే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.

# భూకబ్జాలపై తరలివచ్చిన బాధితులు

## ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదులు - న్యాయం చేయాలని నేతల ముందు గోడు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా విన తుల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్‌బాబు, అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ స్వామి నాయుడు అర్జీలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాడు లో తమ భూమిని కాకా సాంబయ్య, ఆయన భార్య కాకా పోలేశ్వరి కబ్జా చేశారని బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం కావూరు గ్రామానికి చెందిన కోడూరి నాగమారుతి ఫిర్యాదు చేశారు. దీనిపై కోర్టులో ఉండగా.. అధికారులు తమ భూమిని డిస్ప్యూట్‌లో పెట్టారని.. దాన్ని తొలగించాలని అభ్యర్థించారు.

తమ భూములకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాదారులు భూమిని ఆక్రమిం చుకున్నారని కర్నూలు జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన మహమ్మద్‌ఖాన్ ఫిర్యాదు చేశా రు. తమ భూమిలోకి వెళుతుంటే దౌర్జన్యం చేస్తున్నారని.. దయచేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై చర్యలు తీసుకుని తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని అభ్య ర్థించారు.

షేక్ పారిజాన్ అనే వ్యక్తికి తన కుమారుడు ఇంటిని తాకట్టు పెట్టి డబ్బులు తీసు కుని తిరిగి చెల్లించినా ఇంటిని వేలం పాట వేసేందుకు కుట్ర చేస్తున్నారని గుంటూరు జిల్లా తెనాలి మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన షేక్ హత్తరు దునిషా తెలిపారు. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ భూమిని కుట్ర పూరితంగా నిషేధిత జాబితాలో పెట్టించి భూమిని కబ్జా చేశారని కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన తుమ్మా వీరాజమ్మ ఫిర్యాదు చేశారు. అధికారులు విచారించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ యూనియన్ సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. తమ జీతాన్ని పెంచాలని అభ్యర్థించారు.

తమ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోర్టు



ఆదేశించినా అధికా రులు పట్టించుకోవడం లేదని..సమస్యను పరిష్కరించాలని కాకినాడ రూరల్ మండలం పెద్దిరెడ్డి సుభాష్ విజ్ఞప్తి చేశారు.

తన కుమారుడు దంగేటి మణికంఠ అయినవిల్లి సచివాలయంలో సర్వేయరుగా పనిచేస్తుండగా ఫిబ్రవరి 4న డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదని కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక బాడవ గ్రామానికి చెందిన దంగేటి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారించి తన కుమారుడి ఆచూకీ కనిపెట్టాలని విజ్ఞప్తి చేశాడు.








## టెక్కలి నియోజకవర్గ రైతాంగానికి మంచి రోజులు : మంత్రి అచ్చెన్నాయుడు

- రూ. 12కోట్లతో 14 ఎత్తిపోతల ప్రాజెక్టుల ఆధునీకరణకు శ్రీకారం
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి
- నీటిపారుదల అధికారులతో మంత్రి అచ్చెన్న సమీక్ష
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నిమ్మాడ (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, అందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు, పనితీరుపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న లిఫ్ట్ ఇరిగిగేషన్ పరిస్థితి వాటి పనితీరుపై అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14 ఉన్నాయని తెలిపిన అధికారులు, వీటన్నిటినీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అధునీకరణ పనులు చేపట్టేందుకు ఎంతనిధులు అవసరమో ప్రతిపాధనలు తయారు చేయాలన్నారు. శ్రీపురం, కురుడు, పొడుగుపాడు, నాయారణవలస, కొత్తపేట, నారాణపురం, చిన్నసాన నిమ్మాడ, పోలవరం, సుబంద్రాపురం, మదనగోపాలసాగరం, ఎత్తపొతల పథకానికి రూ. 12 కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని మంత్రికి అధికారులు వివరించారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయండి**

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. తొలి ప్రాధాన్యత క్రమంలో మదనగోసాగరం పనులు పూర్తి చేయాలని సూచించారు. రూ. 4.80లక్షలు అవసరం ఉంటుందని అధికారులు వివరించారు.

**నేరుగా రైతులను కలవండి**

నియోజకవర్గంలో పర్యటించినప్పుడు కొన్ని గ్రామాల ప్రజలు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని తమ దృష్టికి తీసుకువచ్చారని నూతనంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, అధికారులకు ఆదేశించారు. బూరగాం, గొదలాం, లింగాలవలస, గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడాలని సూచించారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం**

వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయం అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు రూ. 7,71,067 విలువ కలిగిన చెక్కులను తొమ్మిది మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులుఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శిరీష శ్రీకారం



రంపచోడవరం (చైతన్యరథం): అడ్డతీగల మండలం, డి భీమవరం గ్రామంలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మంగళవారం తెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరించారు. తదనంతరం జల్ జీవన్ మిషన్ ద్వారా జరిగే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, పనుల ప్రారంభానికి కూటమి పార్టీల శ్రేణులతో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణరెడ్డి, జె. శ్రీనివాస్ చౌదరి, అన్నం సత్తిబాబు, రాధాకృష్ణ , మాణిక్యాల రావు, బీజేపీ నాయకులు స్వప్న కుమారి, బాలయోగి, కృష్ణ మూర్తి, వై శ్రీనివాస్, వి సతీష్, కె. శ్యామలరావు, నాగబాబు, చెక్కా శంకర్ బాబు, బాబురావు, కె రాజబాబు, నాగబాబు, వెంకటరమణ, అబ్బాయి రెడ్డి, వై శ్రీను, శ్రీనివాస్ ఏసు బాబు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మే 15వ తేదీతో ముగియనున్న మెగా డీఎస్సీ దరఖాస్తుల ప్రక్రియ

# జూన్ 6 నుంచి అన్‌లైన్ పరీక్షలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16 వేలకు పైగా ఉపాధ్యాయ కొలువుల భర్తీకి గత నెలలో మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ త్వరలోనే ముగియనుంది. మే 15వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. మరోవైపు జూన్ 6 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వెలువడిన అతి పెద్ద డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ ఇదే కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు పోస్టులకు పోటీపడనున్నారు. మొత్తం 16,347 పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. 1994 నుంచి 2018 వరకు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో స్పెషల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్లతో కలిపి మొత్తం 13 డీఎస్సీల ద్వారా ఏకంగా 1.8 లక్షల మంది ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేశారు. ఏపీలో చివరిగా 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా వెలువడక పోవడంతో దాదాపు ఏడేళ్లుగా అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం పడిగాపులు కాశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించేందుకు గతేడాది అక్టోబరులో టెట్ కూడా నిర్వహించింది. ఇక 2024 నవంబరులోనే డీఎస్సీ సిలబస్ కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే డీఎస్సీ ప్రకటన జారీ చేయవల్సి ఉండగా.. ఎస్సీ ఉపవర్గీకరణ అమలు నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం నెలకొంది. ఎస్సీ వర్గీకరణ గత నెలలో పూర్తి కావడంతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. అలాగే స్పోర్ట్స్ కోటాను 3 శాతానికి పెంచడమే కాకుండా 421 పోస్టులకు తాజాగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. మొత్తం పోస్టుల్లో జిల్లా స్థాయిలో 14,088 పోస్టులు, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపట్టనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7,487 పోస్టులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 14,088 పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్ర స్థాయి పోస్టులు 259 ఉన్నాయి. జోన్ 1లో 400, జోన్ 2లో 348, జోన్ 3లో 570, జోన్ 4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉన్నాయి. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి.

## ఉచితంగా గుండెపోటు నుంచి కాపాడే ఇంజక్షన్

- రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం



అమరావతి (చైతన్యరథం): గుండెపోటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు టెనెక్టిప్లేస్ సూది మందును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ ఇంజెక్షన్ ద్వారా చాలా మంది ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. గుండెపోటు వచ్చిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే, ఈ సూది మందు ఇచ్చి ప్రాణాలు కాపాడుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో మరణిస్తున్న సంగతి తెలిసిందే. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు ఉన్నట్టుండి గుండెపోటుతో మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన వెంటనే ఆస్పత్రులకు వెళితే టెనెక్టిప్లేస్ ఇంజక్షన్ ఇస్తారు. అయితే ఇది చాలా ఖరీదైనది కావడంతో కేవలం ప్రైవేటులోనే అందుబాటులో ఉంది. దీంతో పేదలు చికిత్స తీసుకోలేక చనిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏపీ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో ఇకపై పేదలకు కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉండనుంది.

## అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం



అనకాపల్లి (చైతన్యరథం): జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గత కొద్ది రోజులుగా ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షంతో పాటు గాలి, దుమారం చెలరేగి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ క్రమంలోనే అనకాపలి జిల్లా పరవాడ ఫార్మాసిటీ సమీపంలో గాలి దుమారానికి విద్యుత్ వైరు తెగిపడి అగ్ని ప్రమాదం జరిగింది. హైటెనన్ విద్యుత్ వైరు తెగి ఓ తుక్కు దుకాణంలో పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గాలి దుమారం వల్ల మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని, మంటల్ని అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సన్మానించి అభినందించారు. మంగళవారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గుమ్మలక్ష్మీపురం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కురుపాం ఎమ్మెల్యే, మండల విద్యాశాఖ వారు సన్మానించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన అందించినందుకు ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి పది మందికి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత చదువులు అభ్యసించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్టీ నాయుడు, డిప్యూటీ డీఈవో జ్ఞాన ప్రకాష్, సురేష్, విద్యా కమిటీ చైర్మన్ సొంటెనా రాజేష్, ఎంఈవో 1 చంద్రశేఖర్, ఎంఈవో -2 భీముడు, ఎంపిడిఓ సాల్మన్ రాజ్, ఎమ్మార్వో శేఖర్, విశ్రాంతి ఉపాధ్యాయులు హరి ప్రసాద్, జగన్నాథ్ రాథో, తదితరులు, మండలంలోని 13 పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ రూపొందించాలి

●అధికారులను ఆదేశించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఏలూరు (చైతన్యరథం): జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు వెంటనే అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో మంత్రి కొలుసు మాట్లాడుతూ ఏలూరు. జిల్లాలోని జాతీయ రహదారిపై ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఏలూరు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దాబా, హెూటల్, అనుమతి లేని ప్రదేశాల్లో భారీ వాహనాల పార్కింగ్, వాహనాలు అతివేగం, తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. హైవే పెట్రోలింగ్ నిరంతరం నిఘా ఉండాలన్నారు. కలపర్రు నుంచి గుండుగొలను వరకు జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు లేని ప్రదేశాల్లో సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా సంభవించే బ్లాక్ స్పాట్స్ని గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు పలు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించారన్నారు. సీతంపేట సమీపంలోని కొత్తగూడెం వద్ద, గుండుగొలను సమీపంలోని కొమిరెపల్లి వద్ద పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు మంజూరు చేయించినట్లు చెప్పారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... కలపర్రు నుండి గుండుగొలను వరకు గల జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్డు లేవని, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ రహదారిపై నూజివీడుకి వెళ్లే సర్వీస్ రోడ్డుకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, అక్కడ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలకు తప్పిన పెను ప్రమాదం

● శంకుస్థాపన కార్యక్రమంలో కూలిన స్టేజ్... అప్రమత్తంగా వ్యవహరించి కిందకు దిగిన నేతలు

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలోని భీమిలిలో టీడీపీ నేతలకు పెను ప్రమాదం తప్పింది. భీమిలి పరిధిలోని పద్మనాభంలో ఎమ్ఎస్ఎమ్ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు హాజరయ్యారు. దీంతో సందడి వాతావరణ నెలకొంది. శంకుస్థాపన పూర్తి అయిన తర్వాత జరిగిన పరిణామంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. స్టేజ్ వద్ద జరిగిన హఠాత్పరిణామంతో టీడీపీ నేతలు కూడా ఉలిక్కిపడ్డారు. ఎమ్ఎస్ఎమ్ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఛైర్మన్ శివశంకర్ పాల్గొన్నారు. అంతా కలిసి శంకుస్థాపన పూర్తి చేశారు. కానీ ఇంతలోనే అనుకోని ఘటన చోటు చేసుకుంది. శంకుస్థాపన సమయంలో స్టేజ్ కూలింది. దీంతో స్టేజ్పై ఉన్నవాళ్లు భయాందోళనకు గురయ్యారు. శంకుస్థాపన కార్యక్రమం పూర్తయిన అనంతరం నేతలందరూ కూడా ఒకేసారి స్టేజ్ ముందుకు వచ్చేశారు. అయితే సామర్థ్యంకు మించి నేతలు అంతా స్టేజ్ పైకి వచ్చేయడంతో కుప్పకూలింది. ప్రమాద సమయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఛైర్మన్ శివశంకర్ స్టేజ్పైనే ఉన్నారు. అయితే వీరు ఉన్న ప్రాంతంలో కాకుండా చివరలో స్టేజ్ కూలింది. వెంటనే అప్రమత్తమైన నేతలు అంతా స్టేజ్ నుంచి కిందకు దిగేశారు. టీడీపీ నేతలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే టీడీపీ నేతలు ఉన్న సమయంలో స్టేజ్ కూలిన వార్త సంచలనంగా మారింది.

# నిమ్మలకు కేక్ తినిపించిన సీఎం



అమరావతి (చైతన్యరథం): సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు కేక్ తినిపించారు. ఈ మేరకు అక్కడ జరిగిన వివరాలను మంత్రి నిమ్మల స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ క్రమంలో ముందుగా మంత్రి నిమ్మల రామానాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా చంద్రబాబు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం నాకు చాలా సంతోషం, సంతృప్తి కలిగించాయన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి స్ఫూర్తి, ఆశీస్సులతో, క్రమశిక్షణ, నిరంతర సేవతో భవిష్యత్తులో పని చేస్తానని తెలిపారు.

# కూటమి పాలనలో గిరిజనులకు న్యాయం : మంత్రి గుమ్మిడి



విజయనగరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో గిరిజనులకు న్యాయం జరుగుతుందని, ధైర్యంగా ఉండాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. తొందరపడి ధర్నాలు చేస్తే బిడ్డల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. మంగళవారం సాలూరులో గిరిజన సంఘం నాయకులతో ఆమె సమావేశమయ్యారు. గత వైకాపా ప్రభుత్వం జీవో నెంబర్ 3ను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. సమావేశానికి ముందు మంత్రి సంధ్యారాణి గోపాలపురం గ్రామ దేవత పండగలో పాల్గొని పూజలు చేశారు. మెంటాడ మండలం కొండ లింగాలవలస సచివాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు.

# టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకుడి దౌర్జన్యం... గుండెపోటుతో మృతి



నందిగామ (చైతన్యరథం): చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో టీడీసీ కార్యకర్త గురవయ్య ఇంటిపై వైసీపీ కార్యకర్త పోతురాజు దాడి చేసిన ఘటనలో గురవయ్య మృతి చెందాడు. సోమవారం రాత్రి పోతురాజు, గురవయ్య ఇంటికి వెళ్లి అతన్ని బెదిరించడంతో భయాందోళనకు గురైన గురవయ్య గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. ఈ మేరకు అతని కుటుంబసభ్యులు చందర్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిలవేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా



విజయవాడ (చైతన్యరథం): వేసవి సందర్భంగా అజిత్ సింగ్ సదరరు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 60 డివిజన్ కార్పొరేటర్ కంచి దుర్గ, కంచి ధన శేఖర్, అధ్యక్షులు బేవరా సూర్య, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో మస్కట్ నుంచి అమరావతి




గుడివాడ (చైతన్యరథం): విదేశాల్లో అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తనను ఎమ్మెల్యే రాము చొరవతో మంత్రి లోకేశ్ ఇంటికి చేర్చారని గుడివాడకు చెందిన ఉండ్రమట్ల ప్రేమకుమారి తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఆమె ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి తన తల్లితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వివరాలు పేమకుమారి మాటల్లోనే.. 'నేను గతేడాది సెప్టెంబరులో ఓ ఏజెంట్ ద్వారా మస్కట్కు ఉపాధి నిమిత్తం వెళ్లా. ఓ ఇంట్లో పనిలో చేరాక చర్మవ్యాధి వచ్చింది. వారే ఆసుపత్రిలో చేర్పించారు. తరువాత మరో ఇంట్లో పనికి పెట్టారు. మళ్లీ చర్మవ్యాధి తీవ్రమైంది. యజమానులు అసహ్యించుకున్నారు. ఏజెంట్ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో చాలా కష్టాలు పడ్డాను. ఇంటికి వద్దామంటే ఏ దారీ దొరకలేదు. నా చిన్న నాటి స్నేహితుడు మోటుపల్లి కల్యాణ్ చిన్ని అనే అతని ఫోన్ నంబరు గుర్తుకు వచ్చి ప్రయత్నించాను. కల్యాణ్ చిన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వద్ద పని చేస్తుండడంతో నా సమస్య పరిష్కారమైంది. వెంటనే రాము నారా లోకేశ్ బృందానికి సమాచారం ఇచ్చారు. వారు ఒమన్లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించారు. అక్కడి నుంచి వారు ఏర్పాట్లు చేయడంతో ఏప్రిల్ 30న స్వదేశానికి వచ్చాను. ఎమ్మెల్యే రాము కృషితోనే తాను మళ్లీ తల్లిదండ్రుల వద్దకు చేరాను. తల్లి, తండ్రి, అక్క ఉన్నారు. వారి బాధ్యత నాదే కావడంతో మస్కట్ వెళ్లాల్సి వచ్చింది. మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే రాముకు రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.

# పార్టీని బూత్స్థాయి నుంచి మరింతి బలోపేతం చేయాలి : టీడీపీ నేత చందశ్రేఖర్



ఆముదాలవలస (చైతన్యరథం): పార్టీని బూత్స్థాయినుంచి మరింత బలోపేతం చేసే బాధ్యత ప్రతికార్యకర్త, నాయకుడు తీసుకోవాలని ఆమ దాలవలస నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు చంద్రశేఖర్ కోరారు. సోమవారం పొందూరులో టీడీపీనాయకులతో చర్చించారు. ఈసందర్భంగా పలువురునాయకులు పార్టీ, ప్రభుత్వపరంగాఉన్న సమస్యలను పరిశీలకులు దృష్టికి తీసుకువెళ్లారు. ఐకంగా త్వరలో జరిగే స్థానికసంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు తోడ్పడాలని సూచించారు. కార్యక్ర మంలో టీడీపీ మం డలాధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్, నాయకులు కూన సత్యనారాయణ, బలగ శంకరభాస్కర్, సీపాన శ్రీరంగనాయకులు, బాడాన గిరి, వరదరాజులు, భాస్కరరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): 35వ డివిజన్ పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానాను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. ముస్లిం సోదరులతో కలిసి ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గతంలో ముస్లిం సోదరుల కోసం ఈ షాది ఖానా ను నిర్మించుకున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు కమిటీల సభ్యులుగా ఇష్టానుసారంగా వ్యవహరించి ముస్లిం సోదరుల నుండి అధిక మొత్తంలో వసూలు చేసి షాది ఖానాను దోచుకొని తిని, దాన్ని నిర్వహణను గాలికి వదిలేసారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయన్నారు. మౌజన్ ఇమామ్ల కోసం ఇస్లామిక్ కౌన్సిలింగ్ సెంటర్‌ని ఏర్పాటు చేశారని, మొత్తం పూర్తి చేయకుండానే హడావిడిగా ఎన్నికల ముందు వైసీపీ నేతలు ప్రారంభించుకున్నారన్నారు. దీని మొత్తాన్ని పరిశీలించి సుమారు 50 లక్షల రూపాయల పనులు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించాము. వీటన్నిటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గల్లా మాధవి హామీ ఇచ్చారు. షాది ఖానా వెనుక స్థలం ఆక్రమణకు గురైన సమగ్ర విచారణ జరిపి భూమిని కాపాడుతామని, త్వరలోనే షాదీఖానా కమిటీని ఏర్పాటు చేయబోతున్నామని, వీరి ద్వారా షాదిఖానాను అభివృద్ధి చేయబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరెంటి వర ప్రసాద్, షేక్ అబ్దుల్ రహీం, లాల్ వజీర్, రఫీ, చిన్న బాజీ, నాగూర్, సుభాని, రబ్బానీ, నజీర్, బుడే, మీరావలి, బాబు,అస్మా, రఫీ, సైదా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- దేశంలోనే అమరావతి గొప్ప రాజధానిగా రూపుదిద్దుకుంటుంది

:ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): దేశంలోనే అమరావతి రాజధాని గొప్ప రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. మంగళవారం గుంటూరు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఛైర్మన్ ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో జగన్‌రెడ్డి తన పరిపాలనతో ప్రజల రాజధాని అమరావతిని పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన జగన్‌రెడ్డి ఆంధ్రుల రాజధాని అమరావతి విషయంలో ఎందుకు మాట మార్చారాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజల అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రపంచానికి ధీటైన రాజధానిగా ప్రజల రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అమరావతి పునర్నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో రాజధాని అమరావతి అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. గడిచిన పది నెలల్లో సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోక రాష్ట్రం అల్లకల్లోలమైందన్నారు.

# క్రిటికల్ కేర్ కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట మండలం లింగంగుంట్ల అగ్రహారం ప్రభుత్వ వైద్యశాల వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు స్థలాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు రూ.38 కోట్ల మంజూరు చేసారని శంకుస్థాపన చేసి క్రిటికల్ కేర్ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మించడం వల్ల జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సేవలు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు నీటి సమస్యను రాయనీయం : మంత్రి కొల్లు రవీంద్ర

- రూ.2.68 కోట్లతో మచిలీపట్నంలో ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ ప్రారంభం



మచిలీపట్నం (చైతన్యరథం): నగర ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆయన నగర పరిధిలోని మాచవరం రెండవ డివిజన్లో దాదాపు రూ.2.68 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 500 కిలో లీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయరును జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా దాదాపు ఐదు లక్షల లీటర్లను నిల్వ చేసి నగర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ రిజర్వాయరును నిర్మించడానికి 2014లో అమృత్ పథకం కింద కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి పనులు చేపట్టినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో మాచవరంతో పాటు గిలకలదిండిలోని రెండు ట్యాంకులు నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేసి నగర ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 14 ప్రాంతాలలో రిజర్వాయర్లను ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్తులో అవసరం మేరకు మరిన్ని రిజర్వాయర్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కూడా 200 ఎకరాలలో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అప్పటి టిడిపి ప్రభుత్వ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. తర్వాత 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో తరకటూరు పైపులైన్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టామన్నారు. అదేవిధంగా నీటిని శుద్ధి చేయడానికి రూ.16 కోట్ల వ్యయంతో నగరంలో ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకూడదనే ఉద్దేశంతో ఇటీవల దాదాపు వెయ్యి హార్స్ పవర్ సామర్థ్యం గల మోటార్లను పెట్టి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నింపామని, దీనివల్ల బందరు పట్టణంతోపాటు బందరు మండలం, పెడనకు రాబోయే రెండు నెలలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరిపోయినంత నీటి లభ్యత ఉందని మంత్రి తెలిపారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంత్రి ముందుచూపుతో రాబోయే 70 రోజులకు బందరు నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపారని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందనడంలో ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కూటమి నాయకులు మాదివాడ రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన చీఫ్ విప్ జీవీ, మక్కెన



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుని మంగళవారం వెలగపూడి సచివాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మర్యాపూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లా నుంచి మరో కీలకమైన పదవిని ఇచ్చినందుకు ఈ సందర్భంగా వారు ఇరువురు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మొక్కను బహూకరించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు... మక్కెనకు జీడీసీసీబీ ఛైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు చెప్పడంతో పాటు పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల గురించి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించామన్నారు. వినుకొండ న్యాయవాదులను కూడా వెంట తీసుకుని వెళ్లి వినుకొండలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు, నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు కేటాయించి అవసరమైన మానవ వనరులను సమకూర్చాలని విజ్ఞప్తి చేశామన్నారు. నియోజకవర్గంలో ఓల్టేజీ సమస్య ప్రాంతాల్లో విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిలు విడుదల, ఈపూరు, దొండపాడు ఎన్నెస్పీ కాల్వలపై తూములు ఏర్పాటు చేయాలని కూడా మనవి చేశామన్నారు. ఎన్నెస్పీ కాల్వలకు తూములు ఏర్పాటు చేసి ఈపూరు, దొండపాడు చెరువులకు నీరు సరఫరా చేసేందుకు నిధులు కేటాయించాలని కూడా విజ్ఞప్తి చేశామని, అన్నింటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రశంసనీయమని వివరించారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయిలో చేసి చూపించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రబాబుకి జీవీ ఆంజనేయులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు (చైతన్యరథం): పర్చూరు మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో పొగాకు రైతులు వారు పండించి నిల్వ చేసిన పంటను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. పొగాకు రైతులకు మేలు జరిగేల ప్రభుత్వ యంత్రాంగం అనుక్షణం అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యర్థన మేరకు ఒక పద్ధతి ప్రకారం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని లేని పక్షంలో మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించేది లేదని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు

తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కంటిన్యూ అవుతున్నాయి. ఉదయం ఎండల తీవ్రత.. సాయంత్రానికి ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్రలోని పలు



ప్రాంతాలను వర్షాలు వీడడంలేదు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులోనూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఒకవైపు ఎండ, మరోవైపు వాన పడడం ఆశ్చర్యం కలిగించింది.

# గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలి

## అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు

కోవూరు, (చైతన్యరథం): సామజికంగా వెనుకబడ్డ యానాదులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరవేయడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. విజయవాడలోని వెన్నెలకంటి రాఘవయ్య కాన్ఫరెన్స్ హాలులో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న 10వ గవర్నర్ బాడీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న గవర్నర్ బాడీ సభ్యురాలి హెూదాలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. కోవూరు నియోజకవర్గంలో యానాదులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులను ఆమె అధికారులకు వివరించారు. 2016 నుంచి 2022 వరకు నేషనల్ షెడ్యూల్ ట్రైబ్స్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కేవలం 72 మంది లబ్ధిదారులకు రుణ సహాయం అందించిన గణాంకాలు చూస్తుంటే ప్రభుత్వ పథకాలపై గిరిజనుల అవగాహన రాహిత్యం కనిపిస్తుందన్నారు. యానాదులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకాలను అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. గిరిజనులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడంలో ఆధార్ ప్రధాన అవరోధంగా మారుతోందన్నారు. గిరిజనులలో చాలా మందికి బ్యాంక్ అకౌంట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. అధికారులు స్పందించి గిరిజనులను ఒప్పించి బ్యాంక్ ఖాతాలు తెరిచేలా చొరవ తీసుకోవాలన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరుపేట మండలంలో అధికారులను జిల్లా అధికారుల సహకారంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గిరిజన పిల్లలకు ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు అందించిన విషయాన్ని ఆమె దృష్టికి తెచ్చారు. గిరిజనులకు ప్రయోజనం చేకూర్చే ధర్తి జన్ జాతీయ ఉత్కర్ష్ అభియాన్ స్కీమ్‌ను కోవూరు నియోజకవర్గంలో వున్న 21 ఆవాసాలకు వర్తించేలా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు చొరవ చూపాలన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా ఈ దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన పిల్లలకు సంబంధించి హాస్టల్ కన్వర్టెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థల సేకరణకు సంబంధించి కొడవలూరు, ఇందుకూరుపేట మండల తహసీల్దారులకు ఆదేశించినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. గిరిజనులకు చదువు యొక్క ప్రాముఖ్యత వివరించి పిల్లలను చదివించేలా ప్రోత్సహించాలని కోరారు. గిరిజన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏజన్సీ ప్రాంతాలతో పోలిస్తే పరిధిలో వున్న జిల్లాలకు తక్కువ నిధులు కేటాయిస్తున్నారని జనాభా ప్రాతిపదకన నిధులు కేటాయించాలని కోరారు. ఎస్సీ జనాభా 50 శాతం కంటే ఎక్కువగా వున్న గ్రామాలకు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా అందించే 20 లక్షల ఆర్థిక ప్రోత్సాహకం ఎస్టీ జనాభా అధికంగా వున్న గ్రామాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాకు బాల బాలికలకు వేర్వేరుగా రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలు సావధానంగా విన్న అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కార్యరూపం దాల్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల సమస్యల పై సంపూర్ణ అవగాహనతో పాటు వారి సంక్షేమనికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని గిరిజనాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు ప్రశంశించారు.






## నాటి జగన్ విధ్వంస పాలనలో కల్లోలం

# నేడు సీఎం చంద్రబాబు పరిపాలనలో కోలాహలం

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మేటి రాజధానిగా అమరావతి నిర్మాణం, దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): తాళ్లూరు మండలం, గుంటిగంగా భవానీ అమ్మవారి దేవస్థానంలో దర్శి మండలం, రాజంపల్లి గ్రామ టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రావులపల్లి ఏడుకొండలు ఆహ్వానం మేరకు సభ్యులు అమ్మవారికి మొక్కులు తీర్చుకునే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రతినిథులు అమ్మ వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయం ఆవర తనను కలిసిన మీడియాతో డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దేశంలోనే అమరావతి రాజధాని గొప్ప రాజధానిగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన పరిపాలనతో ప్రజల రాజధాని అమరావతిని పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన జగన్ రెడ్డి ఆంధ్రుల రాజధాని అమరావతి విషయంలో ఎందుకు మాట మార్చారాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అమరావతి పునర్నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో రాజధాని అమరావతి అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. గడిచిన పది నెలల్లో సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోక రాష్ట్రం అల్లకల్లోలమైందన్నారు. ఈ కార్యక్రమం లో రావులపల్లి ఏడుకొండలు, కుటుంబ సభ్యులు, రాజంపల్లి గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

### అధికారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరిష్కరించారు. కార్యాలయానికి వచ్చిన వారు నేరుగా ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్యను వివరంగా విన్న తర్వాత సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను వివరించారు.



# రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

### అధికారులకు టీడీపీ ధర్మవరం సుబ్బారావు పిలుపు

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌తో కలిసి చేపట్టిన పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. జేసీబీ, ట్రాక్టర్లతో మట్టిని తొలగించి లెవెలింగ్ చేయించారు. త్వరలోనే వైభవంగా చిన్న బజార్ సిటీ బ్యాంకు రోడ్డుని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా మన మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర మీదుగా సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తామని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆధ్వాన్న స్థితికి చేరుకున్న చిన్న బజార్ స్టేట్ బ్యాంక్ రోడ్డుకు విముక్తి కలిగింది అని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగూరు నారాయణకు ధర్మవరం సుబ్బారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, ఏఈ నరేంద్ర , ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల భాస్కర్, 54 బూత్ ఇంచార్జ్ మహాబాషా, రాజేష్, అమృల్లా, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలేరమ్మకు పొంగళ్ళు

### స్వంత నిధులు వెచ్చించిన మాలేపాటి

దగదరి, (చైతన్యరథం): దగదర్తి గ్రామ ఎస్టీ కాలనీలో పోలేరమ్మ పొంగళ్ళు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బా నాయుడు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, పోలేరమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి చేసిన ఖర్చుకు సంబంధించి తన సొంత నిధులను వెచ్చించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ, గోపాల్, పెంచలయ్య, సురేష్, సుధాకర్, వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారు.



## అభాగ్యుడికి ఆర్థికసాయం

### ఎమ్మెల్యే కాకర్ల స్పందన

జలదంకి, (చైతన్యరథం): జలదంకి మండలం చింతలపాలెం గ్రామమునకు చెందిన గురునాథం సీనయ్య ఇటీవల పక్షవాతం బారినపడ్డారు. రెక్కడితే కానీ డొక్కాడని సీనయ్య కుటుంబమును చూసి చలించిపోయిన ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి సుధీర్ బాబు వెంటేనే ఉదయగిరి శాసనసభ్యులుకాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వారీ కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేయాలని కోరిన వెంటనే, వారి కుటుంబ పరిస్థితిని అడిగితెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మానవతాదృక్పథంతో వారికి పింఛను వచ్చేవిధంగా కృషి చేస్తానని మాట ఇచ్చి, 10వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు. ఉప్పుటూరి విజయకుమార్, ఉప్పుటూరి మల్లికార్జున, దేవరపల్లి మాల్యాద్రి, రావూరు విష్ణువర్ధన్, మన్నం రాఘవులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెగా టెక్స్టైల్ పార్కుకు శ్రీకారం

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): ఎమ్మిగనూరు మండలం బనవాసిలో మెగా టెక్స్టైల్ పార్కు నిర్మాణానికి మంగళవారం భూమి పూజ జరిగింది. కార్యక్రమంలో మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, టీజీ భరత్, సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

### ఏర్పాట్లను పరిశీలించిన శాప్ చైర్మన్ రవినాయుడు



తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంలో ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ చైర్మెన్ రవి నాయుడు, పరిశీలకులు సత్యవేడు చంద్రుడు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డినేటర్ శ్రీపతి బాబు, స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు సత్యవేడు మీదుగా యువగళం పాదయాత్ర చేపట్టిన మంత్రి లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కలుసుకోనున్నట్లు నరసింహ యాదవ్ తెలిపారు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, మంత్రులు, అధికారులు ప్రజల్లో ఉంటూ ప్రజల సంక్షేమం దిశగా అడుగువేస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ విజయానికి మెట్లుగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తను కలిసి వారి కష్టానికి గుర్తుగా మంత్రి లోకేష్ ప్రసంశా పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి 879 కోట్లు, చేతి వృత్తుల వారి సంక్షేమం కోసం 1000 కోట్లు ఆదరణ పథకం కోసం నిధులు కేటాయించారన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురువారం జరగనున్న సభకు నియోజకవర్గ నలుమూల నుంచి కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలపాలని, తక్షణ పరిష్కారం చేసేలా మంత్రి లోకేష్ చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ సభ ముగిసిన తర్వాత మంత్రి లోకేష్ కార్యకర్తతో ముఖాముఖి సమావేశం జరుగుతుందన్నారు. రాత్రికి ఇక్కడ బస చేసి మరుసటి రోజు ఉదయం శ్రీసిటీ లో 5వేల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎల్జీ పరిశ్రమకు భూమి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త పునరుత్పత్తి ప్రక్రియ ప్రారంభం

కడప, (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర – కడప మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బయో రిమిడియేషన్ బయో మైనింగ్ ద్వారా చేపట్టిన లెగసీవేస్ట్ రిక్లమేషన్ కార్యక్రమాన్ని పోలిట్ బ్యూరో సభ్యులు, కడప టీడీపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మంగళవారం సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.



## కడపలో టీడీపీ ప్రజాదర్బార్

కడప, (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను స్వీకరించి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అత్యవసరంగా స్పందించాల్సిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.





# కరుట్లపల్లిలో కోలాహలంగా అక్కమ్మతల్లి జాతర

### అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఉరవకొండ, (చైతన్యరథం): నియోజకవర్గంలోని కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ అక్కమ్మతల్లి జాతర మహోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. జాతర మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటికి గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఉరుములు వాయిస్తూ అమ్మవారి ఆలయం వరకు వచ్చారు. అనంతరం అమ్మవారికి వెండి గొడుగులు సమర్పించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రిత, మణిహాస్‌లు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులందరినీ ఎమ్మెల్యే ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. చిన్ననాటి నుంచి అక్కమ్మ అమ్మవారిని కొలుస్తుంటామని, ఎమ్మెల్యే అయ్యాక జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు ఈ ప్రాంతంపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరుట్లపల్లి మాజీ సర్పంచ్ బోయపాటి శ్రీనివాస్ నాయుడు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు, టీడీపీ నాయకుడు సింగమనేని రామాంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# నిలబెట్టుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట

### ఎస్సీలకు స్మశాన స్థలాల కేటాయింపు

కదిరి, (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో భాగంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎస్సీ హిందూ సోదరులకు ప్రతి గ్రామంలో స్మశాన వాటిక కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాటకు కట్టుబడి కదిరి నియోజకవర్గంలో ఎస్సీకుంట, తనకల్లు, తలపుల, గాండ్లపెంట, నల్లచెరువు, కదిరి రూరల్ పరిధిలోని 29 గ్రామాలకు హిందూ స్మశాన వాటికలు సత్య సాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కె వీర నారాయణ సహకారంతో మంజూరు చేయించారు.

# 1200 పడకలకు సర్వజనాసుపత్రి విస్తరణ

### ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథ,): అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్లతో పాటు వైద్యాధికారులు, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సీడీ హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితరాలను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వాటిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్లతో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వైద్య ఆరోగ్యశాఖ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించారు.



# పాలకొండ్రాయుడి భౌతిక కాయానికి టీడీపీ నేతల నివాళులు

### పాల్గొన్న శ్రీనివాస రెడ్డి, చైతన్యరెడ్డి తదితరులు

రాయచోటి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రాజంపేట ఎంపీ మాజీ సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. శ్వాసకోశ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న సమయంలో ఆయన తుదిశ్వాస విడవడం బాధాకరమని పేర్కొన్నారు. రాజంపేట ఎంపీగా, రాయచోటి ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి కూడా సుగవాసి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.





చైతన్యరథం

### పాక్‌తో ఉద్రిక్తతల వేళ..

# ప్రధానితో జాతీయ భద్రతా సలహాదారు భేటీ

**రెండు రోజుల్లో రెండోసారి కీలక చర్చలు - మరోపక్క నేటి మాక్ డ్రిల్‌పై కేంద్ర హోంశాఖ అత్యవసర సమావేశం**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటూ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్న వేళ.. మంగళవారం దేశ రాజధానిలో కీలక సమావేశం జరిగింది. ప్రధాని నరేంద్రమోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ భేటీ అయ్యారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిపై చర్చించారు. వీరిద్దరి మధ్య భేటీ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి ఘోర తప్పిదానికి పాల్పడినవారికి, ఈ కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని చావుదెబ్బ తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ.. ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకునేలా కనిపిస్తున్నారు.



**నేడు 259 లొకేషన్లలో సెక్యూరిటీ డ్రిల్..**

ఇదిలాఉంటే.. కేంద్ర హోంశాఖ కూడా మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు ఈ నెల 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు సోమవారం కేంద్ర హోంశాఖ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆధ్వర్యంలో ఈ వర్చువల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సివిల్ డిఫెన్స్ చీఫ్స్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బుధవారం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్సీసీ/ ఎన్ఎస్ఎస్. నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యా విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. జాతీయ స్థాయిలో బుధవారం జరగనున్న మాక్ డ్రిల్స్ 259 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. 2010లో నోటిఫై చేసిన 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్స్ పైనా ప్రత్యేక దృష్టి సారించారు. రాజస్థాన్, పంజాబ్, జమ్మూకశ్మీర్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లోని జిల్లాలే ప్రధానంగా అందులో ఉన్నాయి. 259 లొకేషన్లను మూడు కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ-1లో 13, కేటగిరీ-2లో 201, కేటగిరీ-3లో 45 ప్రాంతాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌ను, విశాఖపట్నాన్ని ఎంపిక చేశారు.

మాక్ డ్రిల్ నేపథ్యంలో తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా తాత్కాలికంగా మొబైల్ సిగ్నల్స్ నిలిపివేస్తామని తెలిపింది. ట్రాఫిక్ డైవర్షన్స్, కీలక ప్రాంతాల నుంచి అకస్మాత్తుగా ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం మాక్ డ్రిల్లో భాగమేనని పేర్కొంది. యుద్ధం సంభవించే పరిస్థితుల్లో ఎలాంటి ఎమర్జెన్సీని పాటిస్తారో అలాంటి చర్యలు చేపట్టే అవకాశం ఉందని వెల్లడించింది. యుద్ధ సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సెక్యూరిటీ డ్రిల్ జరుగుతోంది. సెక్యూరిటీ డ్రిల్ సందర్భంగా ప్రజల అప్రమత్తత కోసం ఎయిర్ రైడ్ సైరన్స్ మోగిస్తారు. ఈ సైరన్ వినపడగానే వైమానిక దాడుల నుంచి తమను తాము రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రదేశాలకి వెళ్లిపోవాలి. నగరాలలో కొద్దిసేపు విద్యుత్ పూర్తిగా నిలిచిపోతుంది. వైమానిక దాడుల సమయంలో నగరాలను గుర్తించకుండా ఉండేందుకు ఈ ఎత్తుగడ అమలు చేస్తారు. పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలు కమ్యూనిటీ సెంటర్లలో యుద్ధం గురించి శిక్షణ ఇవ్వనున్నారు. యుద్ధ సమయంలో సురక్షిత ప్రాంతాలను ఎలా గుర్తించాలి. ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలి. ఎమర్జెన్సీ సమయంలో ఆందోళనకు గురికాకుండా ఎలా ఉండాలనే అంశాలపై శిక్షణ ఇస్తారు. 1971లో ఇండియా, పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా సెక్యూరిటీ డ్రిల్ నిర్వహించారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత దేశంలో సెక్యూరిటీ డ్రిల్ నిర్వహిస్తున్నారు.

ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. దీనిలోభాగంగా సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ దేశంతో వాణిజ్యం, రాకపోకలను నిషేధించింది. గగనతలాన్ని మూసివేసింది. దీంతోపాటు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా త్రివిధ దళాలను సన్నద్ధం చేస్తోంది. ఈ తరుణంలో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికల్లో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతోంది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై ఐరాస భద్రతా మండలిలో మంగళవారం ఒక క్లోజ్‌డ్ డోర్ సమావేశం జరిగింది. తన సభ్యత్వాన్ని అడ్డంపెట్టుకొని భారత్ వ్యతిరేక తీర్మానం చేయాలని తొలుత పాక్ భావించింది. కానీ, ఈ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇస్లామాబాద్ బహిరంగ అణు బెదిరింపులపై చాలా సభ్యదేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఇటీవల ఆ దేశం క్షిపణి పరీక్షలు నిర్వహించడాన్ని ప్రశ్నించాయి.

## 'గోల్డెన్ అవర్'లో ఉచిత వైద్యం

**రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం - రూ1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స**



న్యూఢిల్లీ: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు ఉపశమనం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం తీసుకొచ్చింది. రోడ్డు ప్రమాద బాధితులకు ఎంతో ఉపయుక్తంగా భావిస్తున్న గోల్డెన్ అవర్ ఉచిత వైద్యాన్ని అమలులోకి తీసుకొస్తూ నరేంద్ర మోదీ సర్కారు సోమవారం రాత్రి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం అందించడానికి వీలు కల్పిస్తూ కేంద్ర రహదారుల రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చినట్లు అందులో ప్రకటించింది. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు గత జనవరిలో తీర్పు వెలువరించిన నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025 గా నామకరణం చేసింది. మోటారు వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైనా ఈ పథకం కింద ఆసుపత్రుల్లో రూ.1.50 లక్షల వరకూ నగదు రహిత వైద్య సేవలు పొందడానికి అర్హులవుతారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజులదాకా ఈ సేవలు పొందవచ్చు.

రోగులకు ట్రామా, పాలీట్రామా సేవలు అందించగల సామర్థ్యం ఉన్న అన్ని ఆసుపత్రులనూ ఈ పథకం కిందికి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఈ నోటిఫికేషన్లో కేంద్ర ప్రభుత్వం సూచించింది. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తెచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తమవద్ద సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో ఆసుపత్రికి పంపాల్సి ఉంటుంది. అందుకోసం సదరు ఆసుపత్రివారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలు అందించిన ఆసుపత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

వాస్తవానికి రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో (గోల్డెన్ అవర్)లో చికిత్స అందితే ప్రమాద బాధితులు ప్రాణాపాయం నుంచి బయటపడతారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని ఈ ఏడాది ఆరంభంలో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యానికి రూపకల్పన చేసింది. ఈ విషయంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కూడా తీసుకున్న కేంద్రం..తాజాగా అన్నింటినీ పరిశీలించి ఈ పథకానికి తుది రూపు తీసుకొచ్చింది. అవే నిబంధనలతో సోమవారం రాత్రి ఈ పథకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థలతో కలిసి జాతీయ ఆరోగ్య అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

## ఈ ఖరీఫ్‌లోనే పాక్‌కు నీటి కటకట!



శ్రీనగర్: సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన ప్రభావం పాకిస్థాన్‌పై ఈ ఏడాది ఖరీఫ్ నుంచే కనిపించనుంది. ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) వేసిన అంచనాల్లో ఈ విషయం వెల్లడైంది. పాకిస్థాన్‌కు వెళ్లే నీటిలో 21 శాతం మేరకు కోత పడొచ్చని పేర్కొంది. ముఖ్యంగా చీనాబ్ నది నీటి లభ్యతలో తగ్గుదలే దీనికి కారణం అవుతుందని తేల్చింది.

ఇప్పటికే సలాల, బాగ్‌లీహార్ డ్యామ్ల గేట్లు మూసేయడంతో పాకిస్థాన్‌కు వెళ్లే నీరు చాలావరకు తగ్గింది. పాక్ సరిహద్దుల్లోనిమరాల వద్ద నీటి కొరత దృశ్యాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. దీని ప్రభావం ఖరీఫ్ సీజన్‌పై పడనుంది. ఇలాంటి చర్యలే కిషన్ గంగా నదిపై కూడా తీసుకోవాలని భారత్ భావిస్తోంది.

మే-జూన్ 10వ తేదీ వరకు ఖరీఫ్ ప్రారంభంలో, ఆ తర్వాత సెప్టెంబర్ వరకు నీటి లభ్యతను సమీక్షించడానికి ఐఆర్ఎస్ఏ సమావేశమైంది. భారత్ నిర్ణయంతో మరాల వద్ద చీనాబ్ నదిలో నీటి లభ్యత పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇది ఖరీఫ్ ప్రారంభ సీజన్లో మరింత నీటి కొరతకు దారితీస్తుందని ఐఆర్ఎస్ఏ వర్గాలు తెలిపాయి. రోజువారీ సమీక్షలు జరిపి.. నీటి లభ్యత మరింత తగ్గితే తమ అంచనాలను మారుస్తామని పేర్కొంది. అక్నూర్‌లో చీనాబ్ నదిలో నీటి ప్రవాహం బాగా తగ్గిపోయింది. దీంతో పర్యాటకులు నది మధ్యలోకి వెళ్లి దిగి ఫొటోలు తీసుకొంటున్నారంటే ప్రవాహం ఎంత తక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితికి సలాల్, బాగ్‌లీహార్ డ్యాముల మూసివేతే కారణంగా తెలిపింది.

## స్కూల్లో జుట్లు పట్టుకుని కొట్టుకున్న మహిళా ప్రిన్సిపాల్, ఉద్యోగిని



భోపాల్: విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన వారే క్రమశిక్షణ తప్పి ప్రవర్తించిన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర కలకలం రేపింది. ఓ పాఠశాలలో మహిళా ప్రిన్సిపాల్, మహిళా లైబ్రేరియన్ జుట్లు పట్టుకుని కొట్టుకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మధ్యప్రదేశ్లోని ఖర్‌గోనే అనే ప్రాంతంలోని ఏకలవ్య ఆదర్శ్ స్కూల్లో ఈ ఘటన చోటు చేసుకొంది. ఏదో విషయంలో మహిళా ఉద్యోగిని, ప్రధానోపాధ్యాయురాలి మధ్య వాగ్వాదం మొదలైంది. దీంతో మహిళా ఉద్యోగిని తన ఫోన్లో దానిని రికార్డు చేయడం మొదలు పెట్టడంతో..ఆ ప్రిన్సిపల్ ఆగ్రహం కట్టలు తెంచుకొని ఆమెను చెంపదెబ్బ కొట్టి.. ఫోన్ లాక్కుని నేలపైకి విసిరింది. దీంతో ఆ ఉద్యోగిని తిరగబడి.. ఎంత ధైర్యం నాపైనే చేయి చేసుకొంటావా..అని ప్రశ్నించి తన ఫోన్ తీసుకోవడానికి వెళ్లింది. ఆ ప్రిన్సిపల్ మరోసారి ఫోన్ లాక్కొని నేలపైకి విసరడంతో అది పగిలిపోయింది. దీంతో ఆ ఉద్యోగిని పూర్తిగా తిరగబడి ప్రిన్సిపాల్‌తో కొట్లాటకు దిగింది. ఇద్దరూ ఒకరిపై ఒకరు చేయిచేసుకుంటూ, జుట్లు పట్టుకుని తీవ్రంగా కొట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం రణరంగాన్ని తలపించింది. వారిని అడ్డుకోవాల్సిన వారు చుట్టూ నిలబడి చోద్యం చూస్తూ.. జుట్లు పట్టుకొని తన్నుకోవడాన్ని కెమేరాల్లో బంధించే పనిలో నిమిగ్నమయ్యారు. చివరికి అక్కడ పనిచేసే ఓ మహిళ వారిని విడదీసింది. తాజాగా ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియో వైరల్ కావడంతో ప్రిన్సిపాల్, మహిళా ఉద్యోగినిలను అక్కడి నుంచి అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

# రెచ్చిపోయిన ఉక్రెయిన్

## - 100 డ్రోన్లతో రష్యాపై దాడులు
## - 4 ఎయిర్‌పోర్టులు తాత్కాలికంగా మూసివేత



యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రష్యా- ఉక్రెయిన్ పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడడంతో.. కీవ్ పెద్దఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్ 100కు పైగా డ్రోన్లతో మాస్కోలోని డజనుకు పైగా ప్రాంతాలపై విరుచుకుపడింది. అయితే పలు డ్రోన్లను తాము సమర్థవంతంగా కూల్చేసినట్లు రష్యా పేర్కొంది. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోకు సమీపంలోని 4 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మాస్కోలోని ప్రధాన ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడుల వల్ల మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా ధ్వంసమయ్యాయని.. దీంతో వాటిని మూసేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. మరోవైపు రష్యా సరిహద్దు వద్ద ఉన్న ఉక్రెయిన్లోని ఖార్కివ్ నగరంపై రష్యా దళాలు 20కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. ఈ దాడిలో నలుగురు గాయపడగా.. దాదాపు 100 మార్కెట్ స్టాళ్లు ధ్వంసమయ్యాయి. మరో ప్రాంతంలో మాస్కో బాంబులు ప్రయోగించిన ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం 'విక్టరీ డే' సందర్భంగా మే 8నుంచి 10 వరకు మూడు రోజులపాటు రష్యా.. ఉక్రెయిన్‌పై పోరు విరమణను ప్రకటించింది. వాటికన్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు హాజరైన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయి.. శాంతి ఒప్పంద చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అనంతరం మాస్కో తన నిర్ణయాన్ని వెలువరించింది. ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ 'విక్టరీ డే'కు ముఖ్య అతిథి అని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల పేర్కొన్నారు.

# మాటమార్చిన బిలావల్..

**శాంతి చర్చలకు పాక్ సిద్ధమంటూ వ్యాఖ్య**

పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దానిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో.. సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతికావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మాడు.



పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీలో పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మన్ బిలావల్ భుట్టో మాట్లాడుతూ.. "భారత్ శాంతిమార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. యుద్ధంపై ఇష్టంతో కాదు, స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమే" అని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనని అంగీకరించాడు. అయితే, అది ముగిసిన అధ్యాయమని.. అది తమ చరిత్రలో ఒక దురదృష్ట భాగమంటూ పేర్కొన్నాడు. ఉగ్రవాదానికి పాక్ బాధిత దేశమని, దాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదన్నాడు.

**ఐరాసలో చుక్కెదురు..**

మరోవైపు భారత్‌కు వ్యతిరేకంగా భద్రతా మండలిలో తీర్మానం చేయించాలన్న పాక్ యత్నాలు మరోసారి బెడిసికొట్టాయి. ఫలితంగా దాయాదికే సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదురయ్యాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలని తేల్చిచెప్పాయి. పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను ప్రశ్నించాయి. అంతేకాదు.. మతం ఆధారంగా అమాయకులను చంపడంపై ఆందోళన వ్యక్తంచేశాయి. భారత్తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పాకిస్థాన్‌కు చాలా దేశాలు సలహా ఇచ్చాయి.

# ఉగ్రమూకలపై పోరాడండి

## వనరుల సహకారానికీ సిద్ధమేనన్న అమెరికా



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా కీలక ప్రకటన చేసింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా న్యూఢిల్లీ పోరాటానికి తాము అండగా ఉంటామని పునరుద్ఘాటించింది. ఈ మేరకు అగ్రరాజ్య ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ వెల్లడించారు. "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ బలంగా నిలబడాలి. అందుకోసం న్యూఢిల్లీ చేసే అన్ని ప్రయత్నాలకు మేం మద్దతిస్తాం. ఉగ్రవాదంపై పోరాటం కోసం భారత్‌కు శక్తివనరులతో సహకారం అందిస్తాం. ఇరు దేశాల మధ్య సంబంధాల్లో ఇది కూడా భాగమే. భారత్‌తో బంధం ఎంత ముఖ్యమో ట్రంప్ యంత్రాంగం అర్థం చేసుకుంది. ఉగ్రవాదం నుంచి ఎదురయ్యే ముప్పు ఎలాంటిదో కూడా మాకు తెలుసు" అని మైక్ జాన్సన్ వివరించారు. ఈ విషయంలో గతంలోనూ అగ్రరాజ్యం భారత్‌కు మద్దతుగా నిలిచిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్ ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్.. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారికి శిక్ష పడేలా తీసుకునే చర్యలకు సహకారం అందిస్తామన్నారు. ఉగ్రవాద పోరులో ఇరుదేశాలు కలిసి పోరాడుతాయని అగ్రరాజ్యాధినేత తెలిపారు.

ఈ విషయంలో గతంలోనూ అగ్రరాజ్యం భారత్‌కు మద్దతుగా నిలిచిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్ ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్.. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారికి శిక్ష పడేలా తీసుకునే చర్యలకు సహకారం అందిస్తామన్నారు. ఉగ్రవాద పోరులో ఇరుదేశాలు కలిసి పోరాడుతాయని అగ్రరాజ్యాధినేత తెలిపారు.

పహల్గాం దాడికి పాల్పడినవారిని కలలో కూడా ఊహించనివిధంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రధాని మోదీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా కేంద్రం కీలక నిర్ణయాలకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు కన్పిస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లో యుద్ధ అప్రమత్తతకు కేంద్రం పిలుపునివ్వడం దీనికి బలాన్ని చేకూరుస్తోంది. గగనతల దాడుల గురించి హెచ్చరించే సైరన్ల వ్యవస్థ పనిచేసేలా చూడాలని, ఇతరత్రా స్వీయరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సోమవారం అన్ని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.



# హార్వార్డ్‌కు ట్రంప్ చెక్

## ఫెడరల్ నిధులు నిలిపివేత

హార్వర్డ్ యూనివర్సిటీ విషయంలో ట్రంప్ యంత్రాంగం అన్నంతపనీ చేసింది. వర్సిటీకి అందించే ఫెడరల్ నిధులను నిలిపివేస్తున్నట్టు అమెరికా ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ ప్రకటించారు. విశ్వవిద్యాలయంపై నియంత్రణ ఆశిస్తూ కొన్ని విధానపరమైన మార్పులు తీసుకురా వాలని సూచించినప్పటికీ.. దానికి ససేమిరా అనడంతో బడ్జెట్, పన్ను మినహాయింపుల్లో కోతలు విధిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ డిమాండ్లను నెరవేర్చే వరకు హార్వర్డ్‌కు ఎటువంటి కొత్త గ్రాంట్లు మంజూరుచేయమని స్పష్టం చేశారు. ఫెడరల్ పరిశోధన గ్రాంట్లకు మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుందని.. యూనివర్సిటీ ట్యూషన్ ఫీజులను చెల్లించడానికి విద్యార్థులకు సహాయపడే ఫెడరల్ ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం కొనసాగి స్తుందని విద్యాశాఖ పేర్కొంది. కొత్త గ్రాంట్లకు అర్హత పొందడానికి హార్వర్డ్.. ఫెడరల్ ప్రభుత్వంతో చర్చలు జరపాల్సి ఉంటుందని మెక్‌మన్ తెలిపారు. అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్న విదేశీ విద్యార్థులకు హార్వర్డులో ప్రవేశం కల్పిస్తూ.. దేశ అత్యున్నత విద్యావ్యవస్థను అపహాస్యం చేసిందని ఆరోపించారు. మరోవైపు విశ్వవిద్యాల యంపై జాతి వివక్షపై ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

అమెరికా ప్రభుత్వం ఫెడరల్ నిధులను నిలిపివేయడాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం వ్యతిరేకించింది. ప్రభుత్వం చేసే చట్టవిరుద్ధమైన డిమాండ్లను పాటించడానికి నిరాకరించడంతో సమాఖ్య ప్రభుత్వం వర్సిటీపై ఇటువంటి చర్యలు తీసుకుం టోందని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తమను ఎన్నిరకాలుగా అణచివేయడానికి ప్రయత్నించినా పోరాడుతూనే ఉంటామని అన్నారు. విదేశీ విద్యార్థుల అక్రమ, హింసాత్మక కార్యకలాపాల రికార్డులను సమర్పిస్తేనే కొత్తగా విదేశీయులను చేర్చుకునేందుకు అనుమతిస్తామని వైట్ హౌజ్ గతవారం హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి స్పష్టం చేసింది. రికార్డులను సమర్పించకపోతే వర్సిటీకున్న ప్రవేశాల అర్హతను రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ పరిణామాలపై హార్వర్డ్ స్పందిస్తూ.. ప్రభుత్వ డిమాండ్లకు ఏమాత్రం తలొగ్గేది లేదని.. తమ స్వాతంత్ర్యం, రాజ్యాంగ హక్కుల విషయంలో రాజీ పడలేమని పేర్కొంది. తాము చట్ట ప్రకారమే నడుచుకుంటా మని.. ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటికి అనుగుణంగానే వ్యవహరించాలని కోరింది. ఈనేపథ్యంలోనే విశ్వవిద్యాలయా నికి ఇచ్చే నిధులపై ట్రంప్ యంత్రాంగం కోత విధించింది.

# గాజా మొత్తాన్ని ఆక్రమించేస్తాం

## ఇజ్రాయెల్ ప్రకటన

గాజా సరిహద్దు వెంబడి ప్రాంతాలను ఆక్రమించిన ఇజ్రాయెల్ సైన్యం.. ఇక గాజా పట్టీ మొత్తాన్ని ఆక్రమించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ కొత్త ప్రణాళికకు ఆమోదం తెలిపింది. ఇజ్రాయెల్ సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ ఎయెల్ జమీర్ చేసిన ప్రతిపాదనకు సోమవారం ఉదయం సమావేశంలో పాల్గొన్న మంత్రులంతా అంగీకారం తెలిపారు. గాజాలో సైనిక కార్యకలాపాలను ఇక భారీస్థాయిలో టెల్ అవీవ్ విస్తరించనుంది. ఇందుకోసం 30 వేల మంది రిజర్వు సైన్యాన్ని రంగంలోకి దింపనుంది. హమాస్‌పై పూర్తిస్థాయి విజయం సాధించడం.. బందీలను విడిపించడమే ఈ కొత్త ప్రణాళిక లక్ష్యమని ఇజ్రాయెల్ అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ నెలలో ట్రంప్ జరపనున్న పశ్చిమాసియా పర్యటన ముగిసేవరకు ఈ ప్రణాళిక అమల్లోకి రాదని తెలుస్తోంది. గాజాను ఆక్రమించడమే కాదు, మానవతా సాయంపైనా పట్టు సాధించాలని ఇజ్రాయెల్ నిశ్చయించింది. ఐక్యరాజ్యసమితి, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధీనంలో ఉన్న సేవలను తమ చేతుల్లోకి తీసుకోవాలన్న లక్ష్యంగా పావులు కదుపుతోంది. అయితే ఇది ప్రాథమిక మానవతా సూత్రాలకు విరుద్ధమని ఐరాస సంస్థలు పేర్కొంటున్నాయి.

## ఆర్‌సీబీకి బిగ్ షాక్..

**ప్లే ఆఫ్స్‌కు విధ్వంసకర ఆల్‌రౌండర్ దూరం!**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమా నులకు బ్యాడ్ న్యూస్. ఆ జట్టు విధ్వంసకర బ్యాటర్, వెస్టిండీస్ క్రికెటర్ రొమారియో షెపర్డ్ జట్టుకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కీలకమైన ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు ముందే రొమారియో షెపర్డ్ జట్టును వీడుతాడని వార్తలు వస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. 16 నిమిషాలే క్రీజులో ఉన్న ఈ విండీస్ ఆటగాడు 14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 53 పరుగులతో భీభత్సం సృష్టించాడు.

అతని ధాటికి ఆర్‌సీబీ చివరి 2 ఓవర్లలో 54 పరుగులు చేసింది. రొమారియో షెపర్డ్ విధ్వంసకర బ్యాటింగ్, యశ్ దయాల్ సంచలన బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్ బెర్త్‌కు చేరువైంది. మరో విజయం సాధిస్తే ఆ జట్టు టాప్-2 ప్లేస్ కూడా ఖరారు అవుతోంది. ఈ మ్యాచ్‌తో రొమారియో షెపర్డ్ ఎంత కీలకమైన ఆటగాడో అందరికి తెలిసొచ్చింది.

**ఐర్లాండ్ పర్యటనకు రొమారియో..**

ఆరంభంలో బెంచ్‌కే పరిమితమైన షెపర్డ్.. లియామ్ లివింగ్ స్టోన్ వైఫల్యంతో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు. అయితే ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు ఆ దేశాల్లో పర్యటించనుంది. ఈ రెండు సిరీస్‌లకు రొమారియో షెపర్డ్ ఎంపికయ్యాడు. అతనితో పాటు గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్ కూడా ఎంపికయ్యాడు.

మే 21-25 మధ్య ఐర్లాండ్‌తో వెస్టిండీస్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత మే 29 నుంచి జూన్ 3 మధ్య ఇంగ్లండ్‌తో మూడు వన్డే సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ల కోసం రొమారియో ఆర్‌సీబీ వీడాల్సి ఉంది. రొమారియో షెపెర్డ్ జట్టు వీడటంపై ఆర్‌సీబీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఒకవేళ అతను దూరమైతే మాత్రం టీమ్ కాంబినేషన్ దెబ్బతిననుంది. మే20, మే 21, మే 23 తేదీల్లో ప్లే ఆఫ్స్ జరగనుండగా.. మే 25న ఫైనల్ జరగనుంది. ఒకవేళ రొమారియో షెపర్డ్ దూరమైతే.. ఆర్‌సీబీ నష్టం జరగనుంది.

**టైటిల్ దిశగా ఆర్‌సీబీ..**

ఈ సీజన్‌లో ఆర్‌సీబీ దుమ్మురేపుతోంది. ఎన్నడూ లేని విధంగా సమష్టి ప్రదర్శనతో టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన ఆర్‌సీబీ 8 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆర్‌సీబీలోని ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు.

# టాప్ ప్లేస్‌లో గుజరాత్

## ముంబైపై 3 వికెట్లతో విజయం





ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. వరుసగా 7 విజయాల తర్వాత సునాయసంగా గెలిచే మ్యాచ్‌లో ఓడింది. గుజరాత్ టైటాన్స్‌తో మంగళవారం వర్షం దాగుడు మూతలు ఆడిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అనేక మలుపులు తిరుగుతూ.. ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చిరస్మరణీయ విజయాన్నందుకుంది.

ఆఖరి ఓవర్‌లో గుజరాత్ టైటాన్స్ విజయానికి 15 పరుగుల అవసరమవ్వగా.. కోయిట్జీ, తెవాటియా గుజరాత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. దీపక్ చాహర్ పేలవ బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ కొంపముంచాడు. ఈ గెలుపుతో గుజరాత్ టైటాన్స్ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ బెర్త్‌కు చేరువైంది. ముంబై తమ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

**విల్ జాక్స్ ఒక్కడే..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులే చేసింది. విల్ జాక్స్(35 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53), సూర్యకుమార్ యాదవ్(24 బంతుల్లో 5 ఫోర్లతో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో సాయి కిషోర్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్, గెరాల్డ్ కోయిట్జీ తలో వికెట్ తీసారు.

అనంతరం గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 19 ఓవర్లలో 7 వికెట్లకు 147 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(46 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 43), జోస్ బట్లర్(27 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, అశ్వని కుమార్ రెండేసి వికెట్లు తీసారు. జస్‌ప్రీత్ బుమ్రా సంచలన బౌలింగ్‌తో విజయం ముంగిట నిలిచిన ముంబై ఇండియన్స్.. ఆఖరి ఓవర్‌లో 15 పరుగులను కట్టడి చేయలేక ఓటమికి తల వంచింది.

**నిరాశపర్చిన సాయి..**

156 పరుగుల లక్ష్యచేధనలో గుజరాత్ టైటాన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. రెండో ఓవర్‌లోనే సాయి సుదర్శన్(5)ను ట్రెంట్ బౌల్ట్ పెవిలియన్ చేర్చాడు. జోస్ బట్లర్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో గుజరాత్ టైటాన్స్ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 29 పరుగులు మాత్రమే చేసింది. పవర్ ప్లే అనంతరం దూకుడుగా ఆడిన ఈ జోడీ.. దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యాపై విరుచుపడింది. హార్దిక్ వేసిన 8వ ఓవర్‌లో 18 పరుగులు వచ్చాయి. అశ్వని కుమార్ వేసిన 12వ ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను తిలక్ వర్మ నేలపాలు చేశాడు. అయితే ఆ మరుసటి బంతికే బట్లర్‌ను అశ్వని కుమార్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

విల్ జాక్స్ వేసిన 13వ ఓవర్‌లో రూథర్ ఫోర్డ్ వరుసగా రెండు బౌండరీలతో పాటు సిక్స్ కొట్టి 15 పరుగులు పిండుకున్నాడు. అశ్వని కుమార్ వేసిన 14వ ఓవర్‌లో మరో సిక్స్ కొట్టడంతో గుజరాత్ 107 పరుగులకు చేరుకుంది. ఈ పరిస్థితుల్లో మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది.

**మలుపు తిప్పిన బుమ్రా..**

ఆ తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమవ్వగా.. బుమ్రా బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ బౌండరీ బాది.. క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ మరుసటి ఓవర్‌లో డేంజరస్ రూథర్‌ఫోర్డ్‌ను బౌల్ట్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో మ్యాచ్ ముంబై వైపు మలుపు తిరిగింది. బుమ్రా తన మరుసటి ఓవర్‌లో షారుఖ్ ఖాన్ ఔట్ చేయగా.. రషీద్ ఖాన్(2)ను అశ్వని కుమార్ పెవిలియన్ చేర్చాడు. ఈ ఓవర్ ఆఖరి బంతికి కోయిట్జీ బౌండరీ బాదడంతో ఆఖరి 2 ఓవర్లలో గుజరాత్ విజయానికి 24 పరుగులు అవసరమయ్యాయి.

**ఆదుకున్న వరణుడు..**

ఈ పరిస్థితుల్లో మళ్లీ వర్షం మ్యాచ్ అంతరాయం కలిగించింది. కాసేపటి తర్వాత ఆటతిరిగి ప్రారంభమవ్వగా.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఒక ఓవర్‌ను కుదించారు. దాంతో గుజరాత్ విజయానికి 6 బంతుల్లో 15 పరుగులు అవసరమయ్యాయి. ముంబై స్లో ఓవర్ రేట్ కారణంగా సర్కిల్ బయట నలుగురి ఫీల్డర్లను మాత్రమే అనుమతించారు. దీపక్ చాహర్ వేసిన ఆఖరి ఓవర్‌లో తొలి బంతిని రాహుల్ తెవాటియా బౌండరీ బాదడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది.

రెండో బంతిని కోయిట్జీ సిక్సర్ బాది, సింగిల్ తీయడంతో పాటు అది నోబాల్ కావడంతో మ్యాచ్ గుజరాత్ వైపు మళ్లింది. ఐదో బంతికి కోయిట్జీ ఔటవ్వడంతో మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారింది. ఆఖరి బంతికి అర్షద్ ఖాన్ సింగిల్ తీయగా.. గుజరాత్ విజయం లాంఛనమైంది. రనౌట్ చేసే అవకాశాన్ని హార్దిక్ పాండ్యా చేజార్చాడు.


# బౌలింగ్‌లో పాట్ కమిన్స్ అదరగొట్టాడు: సంజయ్ బంగర్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం దిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడ్డాయి. వర్షం కారణంగా పూర్తి మ్యాచ్ జరగలేదు. దీంతో హైదరాబాద్ బ్యాటింగ్ చేయలేకపోయింది. వరుణుడి రాకతో మ్యాచ్ రద్దు కావడంతో సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో షమీ గైర్హాజరీతో పాట్ కమిన్స్ బౌలింగ్ ప్రారంభించాల్సి వచ్చింది. కమిన్స్ వరుసగా మూడు ఓవర్లలో మూడు వికెట్లు కూల్చి అద్భుతంగా రాణించాడు. ఈ విషయమై టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

'షమీ బదులుగా పాట్ కమిన్స్ కొత్తబంతితో బౌలింగ్ చేయడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అద్భుతంగా కలిసి వచ్చింది. నిజానికి షమీ ప్రత్యర్థులను హడలెత్తిస్తాడు అని కమిన్స్ అతడి మీద నమ్మకం పెట్టుకున్నాడు. కానీ ఈ మ్యాచ్‌లో అతడు అవతలి జట్టును షమీ కన్నా, పాట్ కమిన్సే ఎక్కువ భయపెట్టాడు. వరుసగా మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి, దిల్లీ క్యాపిటల్స్ను హడలెత్తించాడు. నిజానికి పాట్ కమిన్స్ బంతిని స్వింగ్ చేయాలని అస్సలు చూడలేదు. రైట్ ఏరియాస్ లో వరుసగా బంతులు సంధించాడు' అని సంజయ్ బంగర్ విశ్లేషించాడు.

అలాగే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ టీమ్ ప్రదర్శనపై కూడా అతడు మాట్లాడాడు. 'ఈ సీజన్ ను హైదరాబాద్ ఘనంగానే ప్రారంభించింది. మొదటి మ్యాచ్‌లో వారు 280 పైచిలుకు పరుగులు చేశారు. గత సీజన్‌లోని వీరబాదుడును కొనసాగించబోతున్నాం... అని సంకేతమిచ్చారు. కానీ ప్రతిసారీ వీరబాదుడు ఫార్ములా వర్కౌట్ కాదు. బ్యాటర్లు ఫామ్‌లో ఉన్నప్పుడు ఈ ఫీట్ బాగుంటుంది. కానీ ఎప్పుడైతే వారు ఫామ్‌ల్లో ఉండరో... అప్పుడు మొదటికే మోసం వస్తుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విషయంలో ప్రస్తుతానికి ఇదే జరిగింది' అని సంజయ్ బంగర్ విశ్లేషించాడు.

నిరుడు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ వీరవిహారంతో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయిన హైదరాబాద్... ఈ సీజన్లో చతికిలపడింది. అలాగే బౌలింగ్‌ల్లో షమీ ప్రదర్శన పేలవంగా ఉంది. తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన మహ్మద్ షమీ కేవలం 6 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఈ విషయంలో పాట్‌కమిన్సే 13 వికెట్లతో మెరుగ్గా ఉన్నాడు.





## బ్లో అప్



భాగ్యశ్రీ బోర్సే

# సింగిల్.. డామినేటింగ్ స్టోరీ

శ్రీవిష్ణు సరసన కేతికా శర్మ నటించిన చిత్రం సింగిల్. ఇవానా మరో హీరోయిన్. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన సినిమా శుక్రవారం విడుదలవుతుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేతిక.. తన డ్రీమ్ రోల్, స్పెషల్ సాంగ్ విషయంలో వచ్చిన విమర్శలపై స్పందించింది. "గీతా ఆర్ట్స్'లో నటించాలనే కోరిక ' సింగిల్' నెరవేరింది. ఈ రొమాంటిక్ మూవీలో నేను పూర్వ పాత్రలో కాస్త సీరియస్‌గా కనిపిస్తా. ఓ కారు షోరూం లో పనిచేసే ప్రాక్టికల్ గాళ్ పూర్వ. శ్రీవిష్ణుతో కలిసి నటించడం ఇదే తొలిసారి. ఆయన చాలా సింపుల్‌గా, సరదాగా ఉంటారు. ప్రిపరేషన్ లేకుండా కొన్ని సంభాషణలను సహజంగా చెప్పేవారు.ఆయన కామెడీ టైమింగును అందుకోవడంకొంచెం కష్టమనిపించేది. ఇవానా క్యూట్ గర్ల్. ఈ సినిమావల్ల మేం మంచి స్నేహితులమయ్యాం. ఈ మూవీలో నేను ఆమెను డామినేట్ చేస్తానా? ఆమె నన్ను డామినేట్ చేస్తుందా? పక్కన పెడితే ఇందులోని కంటెంట్ ప్రేక్షకుల్ని డామినేట్ చేస్తుంది"

"రాబిన్‌హుడ్‌లో నేను నటించిన 'ఆదిదా సర్ప్రైజ్' సాంగుకుమంచి స్పందన రావడం హ్యాపీ. అభిమానులు ఆశిస్తున్నట్టుగా... సింగిల్‌లో డ్యాన్స్ ప్రాధాన్యమున్న పాటల్లేవు. నేను... నటిగా దర్శకులు ఏది చెబితే అది చేస్తా. అయితే, 'ఆదిదా సర్ప్రైజ్' విషయంలో వివాదం నెలకొంది. ఈసారి అలాంటి పాటలు ఎంపిక చేసుకుంటే స్టెప్పుల విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించి, జాగ్రత్త పడతా. కెరీర్‌పరంగా నేను హ్యాపీ. ప్రతి సినిమా విషయంలో.. నన్ను నేను తెరపై చూసుకునేందుకు ఆసక్తిచూపిస్తుంటా. ప్రేక్షకులకు ఏ సినిమా నచ్చుతుందో, ఏది నచ్చదో మన చేతుల్లో ఉండదు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ నట ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నా. ఎక్కువగా కమర్షియల్ చిత్రాల్లో నటించిన నేను త్వరలో నటనకు అధిక ప్రాధాన్యమున్న సినిమాలో నటించనున్నా అని చెప్పింది.

### జక్కన్న సైలెంట్‌గా

# కానిచ్చేస్తున్నాడు!

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రాల్లో మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో ఎస్ఎస్ఎంబి 29 కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను ఇప్పటికే షూటింగ్ ప్రారంభించి పలు షెడ్యూల్స్ జరుపుకున్నారు. అయితే, రాజమౌళి తన గత చిత్రాలతో పోలిస్తే, ఈ సినిమా కోసం తన రూటు మార్చుకున్నాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. రాజమౌళి తన గత చిత్రాలను అధికారికంగా అనౌన్స్ చేయడంతో పాటు ఏదో ఒక అప్డేట్ ఇచ్చే వారు. అయితే, మహేష్‌బాబు సినిమాను మాత్రం ఇప్పటివరకు ఆయన అధికారి కంగా ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు.ఈ చిత్ర ప్రారంభోత్సవం కూడా చాలా సింపుల్‌గాచేశాడు.ఇక షూటింగ్ కూడా జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మరే ఇతర అప్డేట్ రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇలాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేయాలంటే అధికారికంగా ఏదో ఒక అప్డేట్ ఇస్తే బాగుంటుందని అభిమానులు భావిస్తున్నారు. మరి మహేష్ బాబు సినిమాపై జక్కన్న ఎప్పుడు మౌనం వీడుతాడో చూడాలి.



### లండన్‌లో

# చరణ్ ఫ్యామిలీ

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం ఓ అరుదైన గౌరవాన్ని పొందుతున్నాడు. లండన్‌లో ప్రపంచ ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్‌చరణ్ మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.ఈ కార్యక్రమం కోసం మెగాఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, రామ్‌చరణ్‌కు దక్కనున్న ఈ అరుదైన గౌరవాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు మెగా ఫ్యామిలీ లండన్‌కు పయనమైంది. మెగాస్టార్ చిరంజీవి,ఆయన భార్య సురేఖతో పాటు.. రామ్‌చరణ్, ఆయన భార్య ఉపాసన, కూతురు క్లిన్ కారా లండన్‌కు పయనమయ్యారు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో రామ్‌చరణ్ స్థాయి గ్లోబల్ స్టార్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఎలా విస్తరించిందో అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

# నా పర్సనల్స్ ఇక మాట్లాడను



నటిగా తనని తాను నిరూపించుకున్న సమంత నిర్మాతగా అదృష్టం పరీక్షించుకోనున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో రూపొందిన తొలి సినిమా 'శుభం'. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం తదితరులు ప్రధాన పాత్రల్లో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. ఈ హారర్ కామెడీ మూవీ 9న బాక్సాఫీసు ముందుకు రానున్న సందర్భంగా సమంత మీడియాతో ముచ్చటించారు. 'ఇకపై వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నా. ఓ యువకుడు నాకు గుడికట్టాడన్న విషయం తెలిసింది. అభిమానుల ప్రేమను స్వీకరిస్తాగానీ, ఇలాంటివి ప్రోత్సహించలేను. అల్లు అర్జున్‌- అట్లీ కాంబినేషన్ మూవీ గురించి మాట్లాడుతూ.. "నేను ఆ సినిమాలో నటిస్తున్నానంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదు. దర్శకుడు అట్లీ నాకు స్నేహితుడు. భవిష్యత్తులో అవకాశముంటే అతడి చిత్రాల్లో నటిస్తా" అన్నారు. 'శుభం' సినిమాని 8 నెలల్లో పూర్తి చేశాం. కొత్త కథలు చెప్పాలి. కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్నది 'ట్రాలాలా' ఉద్దేశం. నటిగా స్టార్డమ్ వచ్చినా.. చిత్ర పరిశ్రమ కోసం ఏదో చేయాలనే ఆలోచన వెంటాడేది. అందుకే కాస్త విరామం తీసుకుని.. నిర్మాత కావాలని ఫిక్స్ అయ్యా. నా నిర్మాణ సంస్థలో రూపొందిన తొలి సినిమాలో నేను నటించకూడదని నిర్ణయించుకున్నా. కానీ, అతిథి పాత్ర కోసం ఎవరినీ అడగలేక నేనే నటించా. 'శుభం' టీమ్‌ని చూస్తుంటే నాకు 'ఏమాయ చేసావె' రోజులు గుర్తొచ్చాయి. నటిగా నా తదుపరి సినిమా 'మా ఇంటి బంగారం' త్వరలో ప్రారంభమవుతుంది" అన్నారు.

# శ్రీలీల ఓకే అంటే..

రామ్‌చరణ్ లేటెస్ట్ మూవీ 'పెద్ది'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేటైంది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ పూర్తి రగడ్ లుక్‌లో కనిపిస్తుండటంతో సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. సినిమాకు సంబంధించి తాజాగా సినీ సర్కిల్స్‌లో ఓ ఇంట్రెస్టింగ్ వార్త జోరుగా చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ అదిరిపోయే మాస్ మసాలా సాంగ్ ఉండనుందని తెలుస్తోంది. ఈ స్పెషల్ సాంగ్‌లో 'కిస్సిక్' అంటూ నేషన్‌ను షేక్ చేసిన యంగ్ బ్యూటీ శ్రీలీల డ్యాన్స్ చేయబోతుందనే వార్త జోరుగా చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే పుష్ప-2 మూవీలో అమ్మడిపాటకు యమ క్రేజ్ దక్కింది. దీంతో ఇప్పుడు మరోసారి ఈ బ్యూటీతో బుచ్చిబాబు సాలిడ్ సాంగ్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం చాలా సెలెక్టివ్‌గా సినిమాలను లైనప్ చేస్తున్న ఈ బ్యూటీ, పెద్ది కోసం మరోసారి స్పెషల్ అవతారం ఎత్తుతుందా? లేదా? అనేది చూడాలి.



# ఆ కథ ఎలా ఉండి ఉండేదో?



టాలీవుడ్ మల్టీటాలెంటెడ్ హీరోల్లో పవన్ కళ్యాణ్ ఒకరు. డైరెక్టర్‌గా పవన్‌చేసిన జానీచిత్రానికి ఇప్పటికీ కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు.అప్పట్లోవచ్చిన సినిమా అనుకున్న రేంజ్‌లో హిట్ కాలేదు. ఇపుడు రీరిలీజ్ చేస్తే మాత్రం మంచివసూళ్లు అందు కునే పొటెన్షియల్ ఫ్లాప్ క్లాసిక్స్‌లో జానీ ఒకటి. అయితే పవన్ ఆ సినిమా తర్వాత దర్శకత్వానికి దూరంగానే ఉన్నారు.కానీ ఆ మధ్య సర్దార్ గబ్బర్‌సింగ్‌కి మాత్రం కథ, స్క్రీన్ ప్లే అం దించడం జరిగింది. కానీ ఇది మీకు తెలుసా? ఒక ఇంట్రె స్టింగ్ సబ్జెక్టుని పవన్ కళ్యాణ్ డైరెక్ట్ చేద్దామనుకున్నారట. అదీ జానీ సమయం లోనే అట.ఆ సినిమా కంప్లీట్‌గా అడవి మృగాల నేపథ్యంలో పవన్ ప్లాన్ చేశారట. అందుకోసం నిజమైన జంతువులనే తీసుకోవాలనీ అనుకున్నారట.అందులో భాగంగానే కొన్ని పులి పిల్లలు ఇతర జంతువులపై రీసెర్చ్ కూడా చేసారని అప్పట్లో రేణుదేశాయ్ ఓఇంటర్వ్యూలో వెల్లడించారు. కానీ ఆ సినిమా ఆగిపోయింది. మరి పవన్ ఆనిమల్స్ బ్యాక్ డ్రాప్ లోఎలాంటి సినిమా అనుకున్నారోకానీ తెరకె క్కించి ఉంటే తనసుంచి మరో కొత్త రకం సినిమా వచ్చి ఉండేదేమో!